

ఎలుకుర్తిలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న స్వామిగౌడ్

చెట్లతోనే మానవ మనుగడ

- హరితహారంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములవ్వాలి...
- బంగారు తెలంగాణలో భాగంగానే మొక్కల పెంపకం
- శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్
- ఎలుకుర్తి, ఆరెపల్లి సర్పంచ్‌లకు అభినందన..

8

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 మహబూబాబాద్

మంగళవారం 1, ఆగస్టు 2017

కరువు మేఘం

- మొహం చాటేసిన వరుణుడు
- అదును దాటిపోతున్నా.. కురవని వర్షాలు
- మైదానాల్లా చెరువులు ◆ బీళ్లుగా పొలాలు
- ముదురుతున్న వరినారు ◆ ఆందోళనలో రైతాంగం
- చిన్నగూడూరు,మరిపెడ,నర్సింహులపేట మండలాల్లో వర్షాభావ పరిస్థితులు
- మిగతా మండలాల్లో కొంతనయం

2

బీళ్లుగా దర్శనమిస్తున్న మరిపెడ మండలం తండా ధర్మారంలోని పొలాలు

నర్సింహులపేట మండలం పక్కీరతండాలో పత్తి పంటకు నీళ్లు కడుతున్న మహిళా రైతు





చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లిలో ముదురుతున్న నారు

ముందు మురిపించిన వరుణుడు ఆతర్వాత క్రమంగా మొహం చాటేశాడు. అదను దాటిపోతున్నా ఆయన అడ్రస్ లేదు. అల్పపీడన ప్రభావంతోనైనా వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే మిగులుతోంది. చిన్నగూడూరు, మరిపెడ, నర్సింహులపేట మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మిగతా మండలాల్లో కాస్త నయం అనే విధంగా ఉంది పరిస్థితి. ముందస్తు వర్షాలకు విత్తనమేసిన కర్షకులకు కష్టాలు తప్పడం లేదు. పంటను కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఇక భారీ వర్షాలు లేకపోవడంతో నాట్లకు సిద్ధం చేసుకున్న వరినారు ముదిరిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పాటికి జలకళన ం సంతరించుకోవాల్సిన చెరువులు కళ తప్పి కనిపిస్తున్నాయి. పోలాలు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. మొత్తంగా కరువు మేఘం కమ్ముకోవడంతో.. కర్షకులను కంగారు వెన్నాడుతోంది.

- చిన్నగూడూరు/నర్సింహులపేట



రివాల్వర్ చేతబూని ప్రత్యూషరెడ్డి ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన ఫొటో


- ఫేస్‌బుక్‌లో మోసాలకు పాల్పడుతున్న మాయలేడీ ప్రత్యూషరెడ్డి అరెస్టు
- కానిస్టేబుల్‌నని చెప్పుకుంటూ పలువురి నుంచి డబ్బుల వసూళ్లు
- రూ.24వేలు, ద్విచక్ర వాహనం, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం
- నిందితురాలు కేసముద్రం వాసే

7

ఖతర్నాక్ కి'లేడీ' ఆటకట్టు

'వరంగల్ జిల్లా' వైపే మొగ్గు?

- ★ రూరల్ జిల్లా రద్దవుతుందని ప్రచారం
- ★ కలెక్టరేట్‌కు ఇబ్బందిగా మారిన భౌగోళిక స్వరూపం
- ★ జయశంకర్‌లో కలుస్తామంటున్న పరకాల
- ★ సీఎం తుది నిర్ణయం పైనే అందరి చూపు



7

కలత చెంది.. ఉసురు తీసుకుని..

8



- కుటుంబ తగాదాలతో వృద్ధుడి ఆత్మహత్య
- తండావాసులకు చెప్పి మరీ బలవన్మరణం
- బ్యాంకు నుంచి రూ.25వేలు డ్రా
- దహన సంస్కరాలకు ఉపయోగించాలని అల్లుడికి విన్నపం
- అవసరమైన సామగ్రి కొనుగోలు
- రేగడితండాలో విషాద ఘటన

బాలుడి మరణంపై వీడని మిస్టరీ

- ◆ హత్యా..? ఆత్మహత్యా..? ◆ రేకెత్తుతున్న అనేక అనుమానాలు
- ◆ మృతదేహాన్ని బంధువులకు అప్పగించిన పోలీసులు
- ◆ గుట్టపైన మరో సమాధి...?!

3

కడుపునింపని కష్టం..



దారిద్ర్యంలోకే ప్రయాణం

ఫైనాన్స్‌లు..వాహన కిస్తీల కోసం అప్పులు..

మారని ఆటోడ్రైవర్ల బతుకులు

కార్మికులుగా గుర్తించాలని వేడుకోలు..

నేడు ప్రపంచ ఆటో డ్రైవర్స్ డే

మహబూబాబాద్‌టౌన్ : ఆటో డ్రైవర్స్ బతుకులు నానాటికి పేదరికంలోకి జారిపోతున్నాయి. ప్రయాణికులను గమ్యాలకు చేర్చుతూ వారి మొహాల్లో చిరునవ్వులు చూస్తున్న వారు..తమ జీవితాల్లో ఆనందం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కరోజూ ఖర్చులు పోను తమకేమీ మిగిలక ఉత్త చేతులతో ఇంటిదారి పట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంచెం వయస్సు మీదపడిన వారి జీవితాలైతే దారుణం. ఆటో తీయని రోజూ పూటగడవని పరిస్థితి. వయోభారం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు. పెరిగిన కుటుంబ బాధ్యతలు, ఆర్థిక సమస్యలతో తల్లడిల్లిపోతున్నారు. పొద్దంతా కష్టపడ్డా పూట గడవక పాయే...రాత్రనక..పగలనక ఆటో నడుపుతూ అష్ట కష్టాలు పడుతూ బతుకు బండిని ఈడుస్తున్నారు. సొంత డబ్బులు లేక ఫైనాన్స్ కంపెనీల వద్ద అప్పులు తీసుకుని ఆటోలను కొనుగోలు చేసుకుంటున్న వారే అధికం. మరో పక్క ప్రతీఏటా ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్‌లంటూ అధిక భారాలు మోపుతున్నారు. సొంత ఇళ్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ అద్దె భారాన్ని మోస్తున్నారు. ఎటూ చూసిన ఉపాధి దొరక్క అందులోనే ఉంటూ పడరాని పాట్లు పడుతున్నారు. రూ.1000 కోట్లు ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి తమ బతుకులను బాగు చేయాలని వేడుకుంటున్నారు.

జిల్లాలో 17వేల ఆటోలు.. 85 వేల మంది ఆధారం..

జిల్లాలో సుమారు 17 వేల పైచిలుకు ఆటోలున్నాయి. ఒక్కో ఆటోపై ఒక్కో కుటుంబం ఆధారపడి ఉంది. అందులో మహబూబాబాద్ అర్బన్, రూరల్ మండలంలో అత్యధికంగా 5500 ఆటోలు ఉన్నాయి. మిగతా ఆటోలు ఇతర మండలాల్లో ఉన్నాయి. వెరసీ జిల్లా వ్యాప్తంగా 17వేల ఆటోలతో 85 వేల మంది జీవనోపాధి ఆధారపడి ఉంది. సదరు ఆటోలు రోడ్డెక్కితినే వారందరి జీవనం సాగుతుంది. జిల్లా జనాభాలో 10 శాతం మంది ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పవచ్చు. లక్షల రూపాయాలు పన్నుల రూపంలో ప్రభుత్వానికి వెచిచస్తున్నపట్టికీ ఆటో డ్రైవర్లకు కార్మికులుగా గుర్తింపు లేదు. కార్మిక చట్టం వర్తింపజేయడం లేదు. ఈ నేపథ్యంలోనే తమను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'లక్ష పిడికిళ్లు - లక్ష నినాదాలతో' హన్మకొండ మునిసిపల్ గ్రౌండ్స్ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు.

రూ.వెయ్యి కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి..

- నలమాస సాయి, తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు



ఆటో డ్రైవర్ల కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.1000 కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి. ఒక్కొ ఆటోపై నలుగురుకు పైగానే కుటుంబ సభ్యులు జీవనోపాధి పొందుతున్నారు. ప్రతి రోజు ఆటో నడిస్తినే కుటుంబ గడుస్తుంది. పొద్దంతా కష్టపడ్డా ఆర్థిక పరిస్థితి మెరుగు పడక పోగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాం.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి..

- రంజాన్, తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి



రాష్ట్రంలో ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. స్వరాష్ట్రం కోసం 22 మంది ఆటో డ్రైవర్లు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. స్వరాష్ట్రంలోనైనా తమ బతుకులు బాగు పడుతాయని ఆశ పడ్డ ఆటో డ్రైవర్లు తెలంగాణ ఉద్యమంలో వీరోచితంగా పోరాడారు. ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి తమను ఆదుకోవాలి. అన్ని ప్రభుత్వ పథకాల్లో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కోటా ఉండాలి.

రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయం

అధికారంలోకి వస్తే పేదల జీవితాల్లోకి వెలుగులు

ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి

డోర్నకల్ : రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు భారతీయ జనతాపార్టీనే ప్రత్యామ్నాయమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. పేద ప్రజల కళ్లల్లో వెలుగులు చూడాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవిత ఆశయమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మాటలు కోటలు దాటుతుంటే చేతలు మాత్రం గడపదాటడం లేదని అన్నారు. డోర్నకల్ జైన్‌భవన్‌లో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మె, సబ్బండవర్గాలు, జేఏసీ పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడ ఇవ్వలేదని విమర్శించారు. నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన కాల్వల్లో చుక్క నీరు కూడ పారడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం పంటభీమా పథకం ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వలన రైతులకు పంటనష్టపరిహారం అందలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్రమోదీ యురియా బ్లాక్‌దందా అరికట్టడం వల్ల రైతులకు ఎరువులు అందుతున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలపై ట్రాక్టర్లను రైతులకు ఇవ్వాలని మంజూరు చేస్తే టీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 104, సంక్షేమ పథకాలను ప్రవేశ పెడితే అవి ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్డుతొలగిస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య, లక్ష్మణ్‌నాయక్, దిలీప్, గాదె రాంబాబు, కొత్త దాస్, వై.బృందాధర్‌రావు, సునిల్‌పాట్ని, బాసగాని నాగేశ్వర్‌రావు, చెరుకుపల్లి మనోహర్, చింతమల్ల జయరాజ్, ఉపేందర్, బాలునాయక్, కడివెండి బాను పాల్గొన్నారు.



డోర్నకల్ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి

వట్టెవాగు బ్రిడ్జి నిర్మాణం..వట్టిమాటేనా..?!

నెరవేరని దశాబ్దాల హామీలు

ప్రజలకు తప్పని అవస్థలు

దూరభారంగా మండల కేంద్రానికి రాకపోకలు

బయ్యారం : పదే పదే అదే వాగ్దానం..హామీ..అయినా అయ్యింది..లేదు.. సమస్య తీరింది లేదు. ఎన్నికల సందర్భంలో గ్రామానికి వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నేతలు త్వరలో వట్టెవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని ప్రజలకు హామీలిచ్చి వెళ్లిపోతుంటారు. హామీలిచ్చి దశాబ్ద కాలం గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం మాత్రం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చివరకు పాలకులు, నాయకుల మాటలకు విసిగెత్తిపోయిన జనం వట్టెవాగు బ్రిడ్జి నిర్మాణం వట్టిమాటేనా.. అని నిట్టూరిస్తున్నారు. ఉప్పలపాడు, చోక్లాతండా రహదారి మార్గమధ్యంలో వట్టెవాగు ప్రవహిస్తుంది. వేసవిలో నీళ్లలేనప్పుడు మాత్రమే ప్రజలు ఈ వాగుగుండా రాకపోకలు సాగుతాయి. మిగిలిన సమయంలో మండల కేంద్రానికి రాకపోకలు సాగించాలంటే మహబూబాబాద్ గుండా రావాల్సిందే. వట్టెవాగు ప్రవహిస్తే పైగ్రామాలైన ఉప్పలపాడు, నర్సాతండా, మాన్యతండా, గొల్లగూడెం, జనార్ధనపురం, లక్ష్మీనరసింహాపురం గ్రామాలకు రాకపోకల తిప్పలు తప్పవు. వాగులోంచి వస్తే మండల కేంద్రానికి సుమారు 7కిలోమీటర్లు మాత్రమే వస్తుంది. అదే మహబూబాబాద్ నుంచి వస్తే దాదాపు మూడొంతులు (20కిలోమీటర్లు) ప్రయాణించాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మండల కేంద్రానికి రాకపోకలు సాగించే తమకు ప్రయాణం దూరాభారంగా మారిందని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తునారు.



బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన వట్టెవాగు ప్రాంతం

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి...

- బయ్య కృష్ణ, గొల్లగూడెం



వట్టెవాగుపై త్వరతగతిన బ్రిడ్జినిర్మాణం చేపట్టాలి. వాగుపై వంతెన లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ముఖ్యంగా రైతులు వ్యవసాయ సీజన్‌లో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. వ్యవసాయానికి సంబంధించిన పురుగుమందులు, ఎరువులతో పాటు వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖలను సంప్రదించాంటే ఒక రోజు మొత్తం కేటాయించాల్సి వస్తోంది. రైతులు, ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని వట్టెవాగుపై ప్రభుత్వం వెంటనే వంతెన నిర్మించాలి.

కలెక్టరేట్‌కు దారి మారింది

మహబూబాబాద్ టౌన్ : కలెక్టరేట్ కార్యాలయానికి కొత్తద్వారం ఏర్పాటు చేశారు. నిత్యం ప్రజాసమస్యలపై విపక్షాలు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం విదితమే. కలెక్టర్, జేసీ చాంబర్లకు సమీపంలోనే ముఖద్వారం ఉండటంతో అక్కడే ధర్నాలు చేస్తుండటంతో వారి విధులకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో విధులకు ఆటకం కలగకూడదనే ఉదేశంతో పాత దారిని మూసివేస్తూ గోడ కట్టారు. కలెక్టరేట్‌కు ముందు భాగంలో సుంవ రాం 100మీటర్ల దూరంలో రెండు గేట్లను ఏర్పాటు చేశారు. అందులో ఒక గేట్ నుంచి లోనికి వెళ్లెందుకు మరో గేట్ నుంచి వాహనాలు, కలెక్టరేట్‌కు వచ్చే పాదచారులు బయటకు వెళ్లె విధంగా ఏర్పాట్లు చేశారు. ఇక నుంచి కలెక్టరేట్ వద్ద ఆందోళనలు, కొత్తగ ఏర్పాటు చేసిన ద్వారాల వద్దనే కొనసాగనున్నాయి.



పాత దారికి గోడ కట్టిన దృశ్యం



కలెక్టరేట్‌లోకి నూతన దారి..

బాలుడి మరణంపై వీడని మిస్టరీ

- ❖ హత్యా..? ఆత్మహత్యా..?
- ❖ రేకెత్తుతున్న అనేక అనుమానాలు
- ❖ మృతదేహాన్ని బంధువులకు అప్పగించిన పోలీసులు
- ❖ గుట్టపైన మరో సమాధి...?!




భీమునిపాదం గుట్టపై పూడ్చిన మృతదేహాన్ని బయటకు తీస్తున్న దృశ్యం, బాలుడు షేక్ ఇర్షాద్ (ఫైల్)

గూడూరు రూరల్ : గూడూరు మండలం సీతానగరం గ్రామ శివారు భీమునిపాదం జలపాతం గుట్టపై జూలై 29న పోలీసులకు లభ్యమైన శవంపై మిస్టరీ కొనసాగుతోంది. అదే రోజు రెవెన్యూ అధికారుల సమక్షంలో స్థానిక వైద్యుడితో పోస్టుమార్టం నిర్వహించి గుట్ట పైనే ఖననం చేసిన విషయం విదితమే. ఈ గుర్తు తెలియని శవం వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేటకు చెందిన షేక్ రషీద్, ఇస్రత్ దంపతుల చిన్న కుమారుడు ఇర్షాద్(12) అని పోలీసులను ఆదివారం బంధువులు ఆశ్రయించారు. జూలై 26న ఇర్షాద్ పాఠశాలకు వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో ఆరా తీసి 27న ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు పలు ప్రాంతాల్లో బాలుడికి సంబంధించిన ఫోటో, దుస్తులు, చెప్పుల ఆధారాలతో ఉన్న పోస్టర్లను అంటించారు. 30న ఖానాపురం మండలం బుధరావుపేటలో బాలుడి మృతదేహాన్ని అప్పగించాలని బంధువులు ఆందోళన కూడా చేపట్టారు. పోలీసులు మృతదేహాన్ని బంధువులకు అప్పగిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. సోమవారం గూడూరు సీఐ రమేష్, కొత్తగూడ ఎస్సై సతీష్, గంగారం ఎస్సై బాలకృష్ణ, ఖానాపురం ఎస్సై గురుస్వామి, గూడూరు తహసీల్దార్ ఎంఏ రాజు, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో రవీందర్‌లతో పాటు మృతి చెందిన బాలుడి బంధువులు మృతదేహాన్ని ఖననం చేసిన ప్రదేశానికి వెళ్లారు. ఖననం చేసిన మృతదేహాన్ని పోలీస్, రెవెన్యూ అధికారుల సమక్షంలో బయటకు తీశారు. బయటకు తీసిన బాలుడి మృతదేహాన్ని తహసీల్దార్ రాజు సమక్షంలో బంధువులకు అప్పగించారు.

బాలుడిది హత్యా..ఆత్మహత్యా..?

ఇర్షాద్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇర్షాద్‌ను గుట్టపైకి ఎవరు తీసుకువచ్చారు.? ఎందుకు తీసుకువచ్చారు.?ఒక్కడే వచ్చాడా..? అతనితోపాటు ఇంకెవరైనా వచ్చారా..? ఒక్కడే అయితే అంత అడవిలోకి ఒంటరిగా ఎందుకు వెళ్లాడు.? వెళ్లాల్సిన అవసరం ఏమిటీ...? వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడా..? లేక ఎవరైనా హత్య చేశారా..? చేస్తే ఎవరు చేశారు..? ఎందుకు చేశారు..? బాలుడి వద్ద ఉన్న సెల్ ఏమైంది..ఎక్కడ..ఎవ్వరి వద్ద ఉంది..? అన్న ప్రశ్నలు అందరి మెదళ్లను తొలుస్తున్నాయి. బాలుడి వద్ద ఉన్న సెల్ నుంచి లాస్ట్ కాల్ ఎవరికి వెళ్లింది.? అన్న విభిన్న కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

గుట్టపై ఉన్న మరో సమాధి ఎవరిది...?

భీమునిపాదం గుట్టపై మృతదేహం లభ్యమైన ప్రదేశానికి సమీపంలోనే ఖననం చేసిన ఆనవాళ్లతో ప్రదేశం కనిపిస్తుండటంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ ప్రదేశంలోకి సహజంగా ఎవ్వరినీ ఖననం చేయడం జరగలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులకు తెలిపిన అనంతరం చేపట్టాల్సిన చర్యలపై పోలీసులు ముందడుగు వేయనున్నట్లు సమాచారం.

భీమునిపాదంపై మద్యం సేవిస్తే చర్య : సీఐ రమేష్


భీమునిపాదం జలపాతం ప్రాంతంలో మద్యం సేవించడం నిషేధించాం. ఎవ్వరైనా మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీతానాగారం గ్రామంలో మద్యం నిషేధిత కమిటీని వేయడంతో పాటు సూచిక బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.

ఆత్మహత్యాయత్నంలో వ్యక్తికి గాయాలు

మరిపెడ(చిన్నగూడూరు): మండలంలోని ఎల్లంపేట గ్రామంలో సోమవారం కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి గ్రామంలోని విద్యుత్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. కురవి మండలం మదాపురం గ్రామ శివారు గిరిజన తండాకు చెందిన భాస్కర్ అత్తగారి ఇంట్లో జరిగిన తీజ్ పండుగ వేడుకలకు హజరైయ్యారు. కాగా, బంధువుల వివాదంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేయగా మహబుబాబాద్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

మహబూబాబాద్ క్రైం : కొత్తగూడ మండల కేంద్రం పరిసర ప్రాంతాల్లో సోమవారం బాంబ్‌స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టింది. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ముందస్తుగా బాంబ్‌స్క్వాడ్ బృందంచే తనిఖీలను నిర్వహించారు. కల్వర్టులను, జన సంచారం ఉన్న రద్దీ ప్రాంతాల్లో అనుమానస్పదంగా ఉన్న ప్రయాణీకుల సంచులను, బ్యాగులను, క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో హెచ్‌సీ నర్సయ్య, బాంబ్‌స్క్వాడ్ సిబ్బంది అంజయ్య, రామయ్య పాల్గొన్నారు.



కల్వర్టులను పరిశీలిస్తున్న బాంబ్‌స్క్వాడ్

'డ్రంక్ అండ్ డ్రైవ్'లో 27మంది రిమాండ్



బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్‌లో బ్రీత్ ఎనలైజర్‌తో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 27 మందికి జైలు శిక్ష విధించినట్లు డీఎస్పీ రాజమహేంద్రనాయక్ సోమవారం తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా డ్రంక్ అండ్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారిని రిమాండ్‌కు తరలించారు. కొన్ని రోజులుగా పట్టణంలో విచ్చలవిడిగా మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంతో పోలీసులు అప్రమత్తమై బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించారు. ఈక్రమంలో పరిశీలించిన స్థానిక ప్రిన్సిపల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ రాధికజస్వాల్ మహబూబాబాద్ టౌన్‌కు చెందిన 9 మంది, కేసముద్రంలో 7, కురవిలో 5, డోర్నకల్‌లో 6 గురు చొప్పున వెరసి 27 మంది మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి రెండ్రోజుల రిమాండ్ విధించినట్లు డీఎస్పీ తెలిపారు.

స్కూల్‌బస్ డ్రైవర్లకు డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీలు...

జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి, మహబూబాబాద్ డీఎస్పీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని స్కూల్‌బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు ట్రాఫిక్ ఎస్సై రవీందర్ తెలిపారు. పాఠశాలల బస్సు డ్రైవర్లు కొంతమంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

- ● మానుకోట పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన
- ● మునిసిపల్ చైర్‌పర్సన్ పూచీకత్తుపై విడుదల



పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్ క్రైం : సిరిసిల్ల జిల్లాలోని నేరళ్ల గ్రామంలో ఇసుకమాఫియాకు వ్యతిరేకంగా ప్రశ్నించిన దళితులపై దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చలో సిరిసిల్ల పేరిట ఆందోళనకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా నుంచి సిరిసిల్లకు కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లకుండ జిల్లా పోలీసులు అప్రమతమై జిల్లా వ్యాప్తంగా 30 మందిని ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం తెల్లవారుజామున సిరిసిల్లకు తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్న జడ్పీఫ్లోర్ లీడర్ మూలగుండ్ల వెంకన్న, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్, మాజీ ఎంపీపీ కిషన్‌నాయక్‌తో పాటు ఆరుగురు కాంగ్రెస్ నాయకులతో పాటు 10 మందిని టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గూడూరు, కురవి, కొత్తగూడ, తొర్రూరు డివిజన్ కేంద్రంలో 20 మంది కాంగ్రెస్ శ్రేణులను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నేతల అరెస్టును నిరసిస్తూ మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర నేతృత్వంలో పార్టీ శ్రేణులు టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగాయి. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ప్రజాసమస్యల పరిష్కారం, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకుల తీరును ప్రశ్నించి ఎండగట్టడంలో కాంగ్రెస్ ముందుంటుందని స్పష్టం చేశారు.

రెండు కేజీల గంజాయి పట్టివేత

- ● ఖమ్మంలో ఇద్దరి అరెస్టు
- ● నిందితుల్లో మనుకోట వాసి



మాట్లాడుతున్న ఖమ్మం రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్

తిరుమలాయపాలెం(ఖమ్మం జిల్లా): వివిధప్రాంతాలకు అక్రమంగా రవాణ చేసేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపారు. వివరాలను సోమవారం తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు రూరల్ ఏసీపీ కె.సురేష్‌కుమార్ వెల్లడించారు. మహరాష్ట్రకు చెందిన ఎస్‌కె నూర్ మహబూబాబాద్‌జిల్లా మరిపెడబంగ్లాలో పదేళ్లనుంచి వస్త్రవ్యాపారం చేస్తున్నాడు. నూర్‌కు గంజాయి తాగేఅలవాటు ఉంది. ఇతనికి మహబూబాబాద్‌జిల్లా కురవి మండలం చింతపల్లి పంచాయతీ శివారు కొత్తూరు గ్రామానికి చెందిన జాటోతు తులిశ్యతో పరిచయం ఏర్పడిందన్నారు. వీరిద్దరు కలిసి వ్యాపారం, వ్యవసాయం చేయడం వల్ల డబ్బులు సరిపోవడంలేదని, ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఇద్దరుకలిసి గంజాయి కొనుగోలు చేస్తూ అమ్మకాలు చేస్తున్నారని వివరించారు. పదినెలల నుంచి వీరద్దరు గూడూరు ఏరియాలో గంజాయిని తక్కువ డబ్బులకు కొనుగోలుచేసి ఖమ్మంలోని అవసరమైన వ్యక్తులకు ఎక్కువ డబ్బులకు అమ్ముతుండేవారని ఏసీపీ తెలిపారు. ఈనెల 30న మండలంలోని సుబ్లేడు క్రాస్‌రోడ్డు వద్ద నూర్ తులిశ్య కలిసి గంజాయి తీసుకుని ఖమ్మంకు వెళ్లడానికి బస్సుకోసం వేచిచూస్తుండగా అనుమానం రావడంతో ఏఎస్సై వెంకటచారి, సిబ్బంది వారిని పట్టుకుని పరిశీలించగా వీరివద్దనుంచి రెండుకేజీల రెండువందల గ్రాముల గంజాయిని పట్టుకున్నారన్నారు సోమవారం నిందితులను అరెస్టుచేసి కోర్టుకు రిమాండ్ చేసినట్టు ఏసీపీ తెలిపారు. సమావేశంలో కూసుమంచి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, ఏఎస్సై వెంకటాచారి, సిబ్బంది చిరంజీవి, రత్నం, మైసయ్య, హమీద్, శ్రీను పాల్గొన్నారు.

'స్టేషన్' ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం

ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం ఉపసర్పంచ్ టీడీపీకి చెందిన మహ్మద్ రఫీపై వార్డు సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. ఈ మేరకు ఆర్డీవో భాస్కర్‌రావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. నిర్ణీత నమూనా-1లో 10 మంది వార్డు సభ్యుల సంతకాలతో విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఆర్డీవో విశ్వాస పరీక్షను పెట్టనున్నట్లు వారు తెలిపారు. స్టేషన్ జీపీలో 14మంది వార్డు సభ్యులుండగా అందులో 11మంది టీఆర్ఎస్ పార్టీకే చెందినవారు కావడం గమనార్హం. దీంతో వారు ఈ అవిశ్వాసానికి సై అంటున్నారు. మరి కొద్ది నెలల్లో పదవీకాలం ముగుస్తున్న దశలో చేపట్టిన ఈ అవిశ్వాసంపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



మహబూబాబాద్‌లో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



గూడూరు పోలీస్‌స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

రాష్ట్రంలో నిర్బంధ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు

కాంగ్రెస్ నేతలు ఉమా, సుచిత్ర

మహబూబాబాద్ టౌన్ : రాష్ట్రంలో నిర్బంధ పాలనపై ప్రశ్నిస్తున్న గొంతుకలను నొక్కడంతో పాటు నేతలను అరెస్టు చేస్తున్నారని మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమా, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర విమర్శించారు. సిరిసిల్ల జిల్లా నేరళ్ల గ్రామంలో ఇసుక మాఫియాను నిరసిస్తూ ఆందోళన చేయడానికి వెళ్లకుండా కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. సిరిసిల్లలో ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తే అక్కడి దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలపై పోలీసులు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి కాంగ్రెస్ పార్టీ అంటే వణుకు పుడుతుందని అందుకే తెలంగాణాలో కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణలో టీఆర్ఎస్ పాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దల్‌సింగ్, మొగిలి ప్రసాద్ రెడ్డి, చెలమల్ల నారాయణ, వంగ వెంకటరమణ, ఖలీల్ పాషా, వాహెద్, తిప్పర్తి శ్రీధర్, ఇంద్రారెడ్డి, బండి ఉప్పలయ్య పాల్గొన్నారు.

గూడూరులో...

గూడూరు: కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిరిసిల్ల బహిరంగ సభకు రెండు వాహనాల్లో భయలుదేరిన గూడూరు కాంగ్రెస్ నాయకులను సోమవారం గూడూరు పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మండల అధ్యక్షుడు కత్తి స్వామి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తుందని, ప్రజాస్వామ్య విలువలను కాల రాస్తుందని ఆరోపించారు. కేసీఆర్ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడిగె సతీష్‌గౌడ్, పర్నెం శ్రీనివాసరెడ్డి, ఎలమందల శ్రీనివాస్, కుండె కిషన్, చిట్టె వెంకటేశ్వర్లు, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రావిరాలలో ఉపాధి పనులు ప్రారంభం

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో ఉపాధి పనుల ను మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద చెరువు నుంచి పొలాలకు వెళ్లే కాల్వకు ఉపాధి హమీ పనులతో మరమ్మతు చేపట్టి నట్లు తెలిపారు. ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించి కూలీలకు 100 రోజులు పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ గోరంట భద్రయ్య, ఉబ్బిని భిక్షం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఉపాధి పనులను ప్రారంభిస్తున్న మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి

విలేజి కేసముద్రం గ్రామ కమిటీ ఎన్నిక

కేసముద్రం : విలేజి కేసముద్రం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొలిపాక బాబు, ప్రధాన కార్యదర్శిగా గుండు గోపాల్‌లను నియ మిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ కన్వీనర్ దస్రూనాయక్ తెలిపారు. ఈ కమిటీ ఉపాధ్యక్షులుగా కొమ్ము వెంకన్న, సహాయ కార్యదర్శిగా బానోత్ చంద్రావతి, కోశాధికారిగా చిలుముల ఉపేంద్రాచారిలను నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం లేని కొందరు వ్యక్తులు పార్టీ అంశాలపై మాట్లాడడం తగదని అన్నారు.



బాబు, గోపాల్

'హత్య కేసును చేధించాలంటూ కలెక్టర్‌కు వినతి'

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం గిర్నీతండాకు చెందిన ఆంగోత్ గణేష్(22) జూన్ 23న అమీనాపురంలోని వ్యవసాయ బావిలో శవమై తేలిన విషయంపై జిల్లా కలెక్టర్ ప్రీతిమీనాకు గణేష్ తల్లిదండ్రులు హేమ్లా, నమ్ము, అన్న వెంకటేష్ ఫిర్యాదు చేశారు. దేశానికి రక్షణ కల్పించే నౌకాదళంలో పనిచేస్తున్న తాను అందరికీ రక్షణ కల్పిస్తుండగా తన కుటుంబానికే రక్షణ లేకుండా పోయిందని పేర్కొంటూ ఆదివారం ఈ మేయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు వెంకటేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అంతకు ముందు రోజే ఈ కేసు అంశాలను పరిశీలించినట్లు తెలిసింది. ఈ మేరకు సోమవారం బాధితులు నేరుగా కలిసి లిఖితపూర్వకంగా ఇవ్వడంతో వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి కేసు త్వరితగతిన చేధించాలని, ఎలాంటి రాజకీయాలకు తావివ్వద్దని ఆదేశించినట్లు బాధితులు తెలిపారు.

టీఆర్‌వీకేఎస్‌లో చేరిన విద్యుత్ ఉద్యోగులు

గూడూరు: గూడూరు మండలంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్ధీకరించడంతో ఆదివారం విధుల్లో చేరిన వారు సోమవారం టీఆర్ఎస్ అనుబంధ సంస్థ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం(టీఆర్‌వీకేఎస్)లో చేరారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ అజ్మీర భీముడు ఆధ్వర్యంలో సభ్యత్వ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భీముడు మాట్లాడుతూ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను సీఎం ఇచ్చిన హామీ మేరకు క్రమబద్ధీకరించడం హర్షనీయమన్నారు. విద్యుత్ ఉద్యోగులు స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలని, ఎక్కడ పనిచేసినా ప్రజల మన్ననలు పొందాలని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో నలమాస సతీష్, భూక్య వెంకటేశ్వర్లు, భూక్య వెంకన్న, అందె శ్రీకాంత్, బానోత్ కిషన్, తాటి శోభన్, ఈసం రవికుమార్, బానోత్ రాంచందర్, దారావత్ సురేష్, బాదావత్ జగన్ పాల్గొన్నారు.



టీఆర్‌వీకేఎస్ డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆధ్వర్యంలో యూనియన్‌లో చేరుతున్న ఉద్యోగులు

వీవోఏల సంఘం ఎన్నిక

కేసముద్రం : గ్రామైక్య సంఘాల సహాయకుల(వీవోఏ)ల సంఘం మండల అధ్యక్షుడిగా మహమూద్‌పట్నం తవుర్యాతండాకు చెందిన భూక్య నెహ్రూను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు మారెపల్లి మాధవి తెలిపారు. ఈ కమిటీ కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా కోమలను నియమించినట్లు చెప్పారు.



నెహ్రూ

సమయపాలన పాటించాలని విజ్ఞప్తి

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సమయపాలన పాటించాలని కోరుతూ అభ్యుదయ, జైకిసాన్, తెలంగాణ రైతు సంఘాల ప్రతి నిధులు సోమవారం కార్యదర్శి అంజిత్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఉదయం 8 గంటలకే మార్కెట్‌కు వచ్చిన అనంతరం 9 గంటలకే వేలం పాటలు, ఆ తర్వాత కాంటాలు నిర్వహించాలని వారు కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బండారు వెంకన్న, కదిరె సురేందర్, చిదిరాల వసంతరావు, గంట దామోదర్‌రెడ్డి, పెరటి వెంకట్రాంనర్సయ్య, బొబ్బాల యాకూబ్‌రెడ్డి, సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మదార్ పాల్గొన్నారు.



మార్కెట్ కార్యదర్శి అంజిత్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల ప్రతినిధులు

సాఫ్ట్‌బాల్ పోటీలో విద్యార్థులకు పథకాలు

మహబూబాబాద్ రూరల్ : రాష్ట్రస్థాయి మినీ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో మహబూబాబాద్ మండలం వీఎస్. లక్ష్మీపురం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించి కాంస్య పథకాలు సాధించినట్లు హెచ్ఎం ఎం.మెషక్, పీఈటీ సమ్మెట ప్రేమ్‌కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి 30వ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన హైదరాబాద్‌లో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎ.దీపిక, పి.వీణ, బి.వైష్ణవి, పి.మానస, వి.నందిని, ఎ.శ్రావణి ప్రతిభ కనబరిచి కాంస్య పథకాలు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. అనంతరం పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ యాకాంతం, హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దళారులను నమ్మొద్దు

ఎస్‌బీఐ మేనేజర్ సత్యనారాయణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : రైతులు నేరుగా బ్యాంకుకు వచ్చి పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. రైతులు గత సంవత్సరం వ్యవసాయ పెట్టుబడుల కోసం తీసుకున్న పంట రుణాల రెన్యూవల్‌కు దళారులను నమ్మొద్దన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులు పహానీ 1బీ, పట్టేదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డును తీసుకువచ్చి రుణాలు రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే 80 శాతం రైతులు రెన్యూవల్ చేసుకున్నారని, మిగతా రైతులు కూడా వెంటనే చేయించుకోవాలన్నారు.



ఏటీఎం పిన్ నెంబర్ చెప్పకూడదు...

ఏటీఎం కార్డు ఉన్న ప్రతీ ఒక్క ఖాతాదారుడు ఏటీఎం కార్డు ఫిన్ నెంబర్‌ను ఇతరులకు చెప్పకూడదని మేనేజర్ సత్యనారాయణ సూచించారు. ఏటీఎంల ద్వారా డబ్బులు డ్రా చేసుకునే సమయంలో తెలియని వారికి పిన్ నెంబర్ ఇవ్వకూడదని తెలిపారు.

వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ నిరసన

కేసముద్రం : ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వాలు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్‌కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పొలెపాక శంకర్ మాట్లాడుతూ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం నుంచి అంబేద్కర్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లేదళ్ల ఐలేష్, మల్లేష్, భిక్షపతి, నగేష్, అశోక్, నాగరాజు, వెంకన్న, సాయి, సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'కౌలురైతుకు గుర్తింపు కార్డులివ్వాలి'

మహబూబాబాద్ రూరల్ : కౌలు రైతుకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. ప్రతీ కౌలు రైతుకు ఎకరాకు లక్ష రూపాయల బ్యాంకు రుణం ఇచ్చే విధంగా జీవోను తీసుకురావాలన్నారు. నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలను అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జోగ్యా దుడ్డెల రాంమ్మూర్తి, మంగ్యా, చంద్రు, యాదగిరి, రాములు పాల్గొన్నారు.



కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

'స్టేషన్' ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం

ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం ఉపసర్పంచ్ టీడీపీకి చెందిన మహ్మద్ రఫీపై వార్డు సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. ఈ మేరకు ఆర్డీవో భాస్కర్‌రావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. నిర్ణీత నమూనా-1లో 10 మంది వార్డు సభ్యుల సంతకాలతో విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఆర్డీవో విశ్వాస పరీక్షను పెట్టనున్నట్లు వారు తెలిపారు. స్టేషన్ జీపీలో 14మంది వార్డు సభ్యులుండగా అందులో 11మంది టీఆర్ఎస్ పార్టీకే చెందినవారు కావడం గమనార్హం. దీంతో వారు ఈ అవిశ్వాసానికి సై అంటున్నారు. మరి కొద్ది నెలల్లో పదవీకాలం ముగుస్తున్న దశలో చేపట్టిన ఈ అవిశ్వాసంపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



మహబూబాబాద్‌లో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



గూడూరు పోలీస్‌స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

రాష్ట్రంలో నిర్బంధ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు

కాంగ్రెస్ నేతలు ఉమా, సుచిత్ర

మహబూబాబాద్ టౌన్ : రాష్ట్రంలో నిర్బంధ పాలనపై ప్రశ్నిస్తున్న గొంతుకలను నొక్కడంతో పాటు నేతలను అరెస్టు చేస్తున్నారని మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్యా ఉమా, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర విమర్శించారు. సిరిసిల్ల జిల్లా నేరళ్ల గ్రామంలో ఇసుక మాఫియాను నిరసిస్తూ ఆందోళన చేయడానికి వెళ్లకుండా కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. సిరిసిల్లలో ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తే అక్కడి దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలపై పోలీసులు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి కాంగ్రెస్ పార్టీ అంటే వణుకు పుడుతుందని అందుకే తెలంగాణాలో కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణలో టీఆర్ఎస్ పాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దల్‌సింగ్, మొగిలి ప్రసాద్ రెడ్డి, చెలమల్ల నారాయణ, వంగ వెంకటరమణ, ఖలీల్ పాషా, వాహెద్, తిప్పర్తి శ్రీధర్, ఇంద్రారెడ్డి, బండి ఉప్పలయ్య పాల్గొన్నారు.

గూడూరులో...

గూడూరు: కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిరిసిల్ల బహిరంగ సభకు రెండు వాహనాల్లో భయలుదేరిన గూడూరు కాంగ్రెస్ నాయకులను సోమవారం గూడూరు పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మండల అధ్యక్షుడు కత్తి స్వామి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తుందని, ప్రజాస్వామ్య విలువలను కాల రాస్తుందని ఆరోపించారు. కేసీఆర్ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడిగె సతీష్‌గౌడ్, పర్నెం శ్రీనివాసరెడ్డి, ఎలమందల శ్రీనివాస్, కుండె కిషన్, చిట్టె వెంకటేశ్వర్లు, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రావిరాలలో ఉపాధి పనుల ప్రారంభం

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో ఉపాధి పనుల ను మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద చెరువు నుంచి పొలాలకు వెళ్లే కాల్వకు ఉపాధి హమీ పనులతో మరమ్మతు చేపట్టి నట్లు తెలిపారు. ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించి కూలీలకు 100 రోజులు పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ గోరంట భద్రయ్య, ఉబ్బిని భిక్షం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఉపాధి పనులను ప్రారంభిస్తున్న మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి

విలేజి కేసముద్రం గ్రామకమిటీ ఎన్నిక

కేసముద్రం : విలేజి కేసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొలిపాక బాబు, ప్రధాన కార్యదర్శిగా గుండు గోపాల్‌లను నియమిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ కన్వీనర్ గుగులోత్ దస్రూనాయక్ తెలిపారు. ఈ కమిటీ ఉపాధ్యక్షులుగా కొమ్ము వెంకన్న, సహాయ కార్యదర్శిగా బానోత్ చంద్రావతి, కోశాధికారిగా చిలుముల ఉపేంద్రాచారిలను నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం లేని కొందరు వ్యక్తులు పార్టీ అంశాలపై మాట్లాడడం తగదని అన్నారు.



బాబు, గోపాల్

'హత్య కేసును చేధించాలంటూ కలెక్టర్‌కు వినతి'

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం గిర్నీతండాకు చెందిన ఆంగోత్ గణేష్(22) జూన్ 23న అమీనాపురంలోని వ్యవసాయ బావిలో శవమై తేలిన విషయంపై జిల్లా కలెక్టర్ ప్రీతిమీనాకు గణేష్ తల్లిదండ్రులు హేమ్లా, నమ్ము, అన్న వెంకటేష్ ఫిర్యాదు చేశారు. దేశానికి రక్షణ కల్పించే నౌకాదళంలో పనిచేస్తున్న తాను అందరికీ రక్షణ కల్పిస్తుండగా తన కుటుంబానికే రక్షణ లేకుండా పోయిందని పేర్కొంటూ ఆదివారం ఈ మేయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు వెంకటేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అంతకు ముందు రోజే ఈ కేసు అంశాలను పరిశీలించినట్లు తెలిసింది. ఈ మేరకు సోమవారం బాధితులు నేరుగా కలిసి లిఖితపూర్వకంగా ఇవ్వడంతో వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి కేసు త్వరితగతిన చేధించాలని, ఎలాంటి రాజకీయాలకు తావివ్వద్దని ఆదేశించినట్లు బాధితులు తెలిపారు.

కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్ : రాష్ట్రస్థాయి మినీ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో మహబూబాబాద్ మండలం వీఎస్. లక్ష్మీపురం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించి కాంస్య పథకాలు సాధించినట్లు హెచ్ఎం ఎం.మెషక్, పీఈటీ సమ్మెట ప్రేమ్‌కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి 30వ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన హైదరాబాద్‌లో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎ.దీపిక, పి.వీణ, బి.వైష్ణవి, పి.మానస, వి.నందిని, ఎ.శ్రావణి ప్రతిభ కనబరిచి కాంస్య పథకాలు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. అనంతరం పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ యాకాంతం, హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ నిరసన

కేసముద్రం : ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వాలు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్‌కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పొలెపాక శంకర్ మాట్లాడుతూ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం నుంచి అంబేద్కర్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లేదళ్ల ఐలేష్, మల్లేష్, భిక్షపతి, నగేష్, అశోక్, నాగరాజు, వెంకన్న, సాయి, సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మొద్దు

ఎస్‌బీఐ మేనేజర్ సత్యనారాయణ



మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : రైతులు నేరుగా బ్యాంకుకు వచ్చి పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. రైతులు గత సంవత్సరం వ్యవసాయ పెట్టుబడుల కోసం తీసుకున్న పంట రుణాల రెన్యూవల్‌కు దళారులను నమ్మొద్దన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులు పహనీ 1బీ, పట్టేదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డును తీసుకువచ్చి రుణాలు రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే 80 శాతం రైతులు రెన్యూవల్ చేసుకున్నారని, మిగతా రైతులు కూడా వెంటనే చేయించుకోవాలన్నారు.

ఏటీఎం పిన్ నెంబర్ చెప్పకూడదు...

ఏటీఎం కార్డు ఉన్న ప్రతీ ఒక్క ఖాతాదారుడు ఏటీఎం కార్డు పిన్ నెంబర్‌ను ఇతరులకు చెప్పకూడదని మేనేజర్ సత్యనారాయణ సూచించారు. ఏటీఎంల ద్వారా డబ్బులు డ్రా చేసుకునే సమయంలో తెలియని వారికి పిన్ నెంబర్ ఇవ్వకూడదని తెలిపారు.

పిల్లలను పాఠశాలకు ఆకర్షితులను చేయాలి

- నృత్య ప్రదర్శనలతో బోధన సులభతరం
- మంత్రి కుమార్తె కడియం కావ్య



సమావేశంలో మాట్లాడుతున్న కడియం కావ్య

తొర్రూరు : ప్రాథమిక దశలో విద్యార్థులను పాఠశాలపై గురువులు ఆకర్షితులను చేయాలని డిప్యూటి సీఎం కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని నితిన్ భవన్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శారద బాల సంస్కారాల కేంద్రంలో విద్య కార్యకర్తల నైపుణ్య శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారి విద్యార్థులను తరగతిపై ఆకర్షితులను చేయడానికి వందేమాతరం ఫౌండేషన్ వారు కార్యకర్తలకు ఆట, పాట, మాట పద్ధతిలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. బడిలో ఆహ్లాదకర వాతావరణం విద్యపై భయం తొలగిపోవడానికి సాంస్కృతిక ప్రదర్శనలతో, ప్రకృతి సిద్ధ ఉదహారణలతో బోధించడం ద్వారా పిల్లలకు తరగతి గది భయం తొలగిపోతుందన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతం కోసం వందేమాతరం ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కళ్లపల్లి రవీంద్ర మాట్లాడుతూ గ్రామంలో బడిని బాగు చేసుకున్నపుడే బడుగుల పిల్లల జీవితాలు మారుతాయన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త జయదీర్ రెడ్డి, ఎంఈవో మహంకాళి బుచ్చయ్య, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు బందు దర్గయ్య, కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కౌలురైతుకు గుర్తింపు కార్డులివ్వాలి'

మహబూబాబాద్ రూరల్ : కౌలు రైతుకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. ప్రతీ కౌలు రైతుకు ఎకరాకు లక్ష రూపాయల బ్యాంకు రుణం ఇచ్చే విధంగా జీవోను తీసుకురావాలన్నారు. నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలను అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జోగ్యా దుడ్డెల రామ్మూర్తి, మంగ్యా, చంద్రు, యాదగిరి, రాములు పాల్గొన్నారు.



కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన

దంతాలపల్లి: ప్రాథమిక ఆరగ్య కేంద్రంలోని వైద్యులు సోమవారం మండలంలోని కుమ్మరికుంట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రత్యేక సమావేశంను నిర్వహించినట్టు వైద్యుడు సీతారాంరాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలోని 12 సబ్‌సెంటర్లలో పని చేసే ఏఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆగస్టు 17 నుంచి వ్యాక్సిన్‌ను ఇవ్వనున్నామన్నారు. వ్యాక్సిన్‌ను 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యుడు అక్షయ్‌కుమార్, సూపర్‌వైజర్లు వెంకన్న, కాంతమ్మ, సత్యనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

తొర్రూరు: మండలంలోని మాటేడులో సోమవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ధర్మారపు మల్లయ్య నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం.షాహినసుల్తానా, పీఎస్ హెచ్ఎం. పి.రఘునారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సహం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించాలి'

మహబూబాబాద్ టౌన్ : ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని పంపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఐలయ్య అన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌తో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రీలే నిరహార దీక్షలు సోమవారం 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చేర్చిన పార్టీలు నేడు మద్దతు ప్రకటించకుండా ముఖం చాటేస్తున్నాయని విమర్శించారు. ఈ దీక్షల్లో ధర్మారపు కనకయ్య, పోలేపాక ఎల్లయ్య, కందిపాటి భిక్షపతి, పులి సోమయ్య, ఇనుగుర్తి మణెమ్మ, పద్మ, యాకమ్మ, ముత్తయ్య, వీరస్వామి, భద్రు, దేవ్‌లాల, శాలీ, జానకి కూర్చున్నారు.

లక్ష పిడికిళ్లు..లక్ష నినాదాల సభను జయప్రదం చేయండి

ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సాయి

మహబూబాబాద్ టౌన్: ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 1న హన్మకొండ మునిసిపల్ గ్రౌండ్‌లో లక్ష పిడికిళ్లు..లక్ష నినాదాలతో నిర్వహించే ఆటో బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి పిలుపునిచ్చారు. సభను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి రూ.1000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, ఉప్పలయ్య, దామోదర్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు

'హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

మహబూబాబాద్ టౌన్ : సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అజయ్ అన్నారు. సదరు డిమాండ్‌తో జిల్లా కేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ సివిల్ సప్లయి సంస్థ ఏర్పాటు నాటి నుంచి కార్మికులు పని చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారంలో పాలకులు, చొరవ చూపిన దాఖలాలు లేవని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.18వేల ఇవ్వడంతో పాటు 50సంవత్సరాలు నిండిన హమాలీలకు రూ.3వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మిక శాఖ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, మంద శంకర్, జక్కరయ్య, రాము, లక్ష్మినారాయణ, కుమార్, సంపత్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఏఐటీయూసీ నేతలు

'జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి'


జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జేసీ దామోదర్‌రెడ్డి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్‌సార్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జేసీ దామోదర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్వింకిల్‌స్టార్ పాఠశాలలో సోమవారం జయశంకర్‌సార్ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంకోసం ప్రజలను, మేధావులను సంఘటితం చేసి చైతన్యవంతం చేసిన మహనీయుడు జయశంకర్‌సార్ అని కొనినయాడారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీల్లో టీఎస్ మోడల్ స్కూల్ ప్రథమ, హోలీఏంజిల్స్ ద్వితీయ, ట్వింకిల్‌స్టార్ తృతీయ స్థానాలు సాధించారు. కార్యక్రమంలో పాణి, సునితాదేవి, ప్రసాద్, అక్బర్, జయపాల్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

మొక్కలను వృక్షాలుగా మారుస్తాం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : హరితహారంలో భాగంగా నాటిన ప్రతీ మొక్కను కన్నబిడ్డలా రక్షిస్తామని చిట్యాల గోపయ్యనగర్ మహిళలు సోమవారం ప్రతిజ్ఞ చేశారు. హరిత దీక్షలో భాగంగా నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిట్యాల గోపయ్య నగర్‌లో మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమా మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మహిళలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో మహిళలు సైతం పాలుపంచుకుని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.

ఇందులో భాగంగా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 90 రోజుల పాటు రోజుకు పది మొక్కల చొప్పున నాటి సంరక్షించేందుకు చర్యలు చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభానీ, అరిపాక రాజేష్, అరవింద్, వినయ్, సమీర్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

'బయో ఉత్పత్తుల అమ్మకాలకు అనుమతులు పరిశీలించాలి'

మహబూబాబాద్ అగ్రికల్చర్: జిల్లాలో బయో ఉత్పత్తుల అమ్మకాల అనుమతులను పరిశీలించాలని జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేమిశెట్టి సోమయ్య, ప్రతాపని సత్యనారాయణ కోరారు. ఈమేరకు జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంపిళ్లద్వారా పరీక్షలు నిర్వహించి అమ్మకాలకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మన్, ఉపేందర్, వెంకన్న, చంద్రయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేంనూరు ఉపసర్పంచ్‌గా రమ

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం వేంనూరు గ్రామ ఉపసర్పంచ్‌గా మేరెండ్ల రమ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఈవోపీఆర్డీ షర్ఫోద్దీన్ తెలిపారు. మూణేళ్ల క్రితం ఉపసర్పంచ్ మేరెండ్ల వెంకన్న విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో మొదటి వార్డు ఖాళీ ఏర్పడింది. సోమవారం ఎన్నికలు నిర్వహించగా అన్ని రాజకీయ పార్టీలు రమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోతు సరోజ, మండల కోఆప్షన్‌సభ్యుడు షరీఫ్, మాజీ ఎంపీటీసీ శ్రీను, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లాపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మల్లం రాజేష్ అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం మీజిల్స్ రూబెల్లా టీకాపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 9 నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల వారందరికీ ఈ టీకాను తప్పనిసరిగా వేయించాలన్నారు. అగస్టు 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి, రెండోవారం పాఠశాలల్లో, మిగిలిన రెండు వారాల్లో అంగన్‌వాడీ సెంటర్లలో టీకాలు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో నిర్మల, స్వరూప, దండె శ్రీహారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'మొక్కలను మనం రక్షిస్తే...అవి మనల్ని సంరక్షిస్తాయి'


మహబూబాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ట్రీ ఆకారంలో కూర్చున్న విద్యార్థినులు

మహబూబాబాద్ టౌన్ : మొక్కలను మనం రక్షిస్తే అవి మానవాళిని సంరక్షిస్తాయని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ కార్యదర్శి గర్రెపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. జీవవైవిధ్య కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సోమవారం మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినులు చెట్టు ఆకారంలో కూర్చొని హరితహారంకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సారయ్య, ధైద వెంకన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి..

మహబూబాబాద్ రూరల్ : నాటిన ప్రతీ మొక్కను సంరక్షిం చుకుంటే అవి మనలను కూడ సంరక్షిస్తాయని కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. మండలంలోని జమాండ్లపల్లి గ్రామశివారు ఫారెస్టు భూమిలో సోమవారం ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు కనీసం 5 నుంచి 10 మొక్కలు నాటి వాటిని సంరక్షిం చుకోవాలన్నారు. డీఎఫ్‌వో కిష్టగౌడ్, ఆర్డీవో భాస్కర్‌రావు, డిప్యూటీ రేంజర్ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.


మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి ఫారెస్టు భూమిలో మొక్కనాటి నీరుపోస్తున్న కలెక్టర్ ప్రీతిమీనా

హరితహారం తెలంగాణకు మణిహారం..

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : హరితహారం తెలంగాణకు మణిహారమని వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిక్కి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని గుండ్లకుంట కాలనీలో కళాశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.జనార్ధన్, మధుకర్, విద్యార్థులు మురశీకృష్ణ, మోహన్, సందీప్, కిరణ్, రవి, పాషా, సైదులు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పెసరబండ తండ పాఠశాలలో..

మహబూబాబాద్ మండలంలోని వేంనూరు శివారు పెసరబండ ఎంపీపీఎస్‌లో హరితహారం కార్యక్రమంలో భాగంగా వేప, కానుగ, టేకు, మునగ, ఉసిరి, సీమతంగేడు మొదలగు మొక్కలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నాటారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులు సదానందం, ఎస్ఎంసీ చైర్మన్ బాదావత్ సేవ్య, వైస్ చైర్మన్ భూక్య జయ, అంగన్ వాడీ టీచర్ సునిత, సోని తదితరులు పాల్గొన్నారు.

అడవుల అభివృద్ధే లక్ష్యం...

నెల్లికుదురు: అడవులు అభివృద్ధి చెందితేనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం హరితహారం కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి వ్యవసాయ మార్కెట్, శ్రీరామగిరి కళాప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతీ మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో క్రిష్ణవేణి మండల ప్రత్యేకాధికారి బలరామారావు, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో హరిప్రసాద్, ఎంఈవో గుగులోతు రాము, సర్పంచ్ కస్తూరి శ్రీను, ఎంపీపీ ఎల్తూరి వెంకటమ్మ, మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి, ఎంపీటీసీ నరేష్, ఎడ్ల వెంకటమ్మ, అంగోతు అంబాలి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్కునాయక్, ఆదూరి కళాధర్‌రాజు ప్రిన్సిపాల్ సదానందం, అద్యాపకులు, విద్యార్థులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.


గుండ్లకుంట కాలనీలో మొక్కలు నాటుతున్న వికాస్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు



నెల్లికుదురులో హరితహారం ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
తొర్రూరు
5
మహబూబాబాద్। మంగళవారం 1 ఆగస్టు 2017
తొర్రూరు । నర్సింహులపేట। దంతాలపల్లి । పెద్ద వంగర। మరిపెడ । చిన్నగూడూరు।

'భూ సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి'

నర్సింహులపేట: గ్రామాల్లో భూ సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని నర్సింహులపేట తహసీల్దార్ వరప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కొమ్మలవంచ గ్రామంలో సర్పంచ్ శారద అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో తహసీల్దార్ మాట్లాడుతూ భూ సమగ్ర సర్వేలో రైతుల వద్దకు వచ్చే అధికారులకు రైతులు తమ భూముల వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. రికార్డుల ప్రకారం రైతులకు ఉండబడిన భూములు ఎంత, రికార్డుల్లో ఉన్న ప్రకారం సాగు జరుగుతుందా లేదా అనే వివరాలను పూర్తి స్థాయిలో క్రోడీకరించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ డొనికని రామన్న, వార్డు సభ్యులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

'రక్తదాన శిబిరం జయప్రదం చేయాలి'

మరిపెడ(చిన్నగూడూరు): ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2న పట్టణ కేంద్రంలో మహారక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఫోటోగ్రఫీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ ఫకృద్దీన్ అన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో పలువురు క్షతగాత్రులు రక్తం అందకపోవటం మూలన మృత్యువాత పడుతున్నారని దీంతో వారి కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతతో యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మణిక్యరావు, నర్సయ్య, సంజయ్, చంటి, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

సర్వే నంబర్లపై క్షేత్రస్థాయి సమావేశం

దంతాలపల్లి: మండలంలోని బొడ్లాడ, నిధానపురం, రామానుజపురం, కుమ్మరికుంట్ల, ఆగపేట గ్రామాల్లో సోమవారం రెవెన్యూ అధికారులు రైతుల సర్వేనంబర్ల ప్రకారం క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తున్నట్లు గిర్దావర్ వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజేందర్, వీఆర్వోలు రమేష్, లావణ్య, రాంచంద్రయ్య, అశోక్, నారాయణ, వీఆర్ఏలు మధు, తోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'ఆటో కార్మికుల ర్యాలీని విజయవంతం చేయాలి'

తొర్రూరు: నేడు ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని తొర్రూరు డివిజన్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు, తొర్రూరు సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్, డివిజన్ అధ్యక్షుడు నక్కా లక్ష్మణ్ కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్‌రూం గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్లు తమ హక్కులను సాధించుకోవడానికి హన్మకొండలో నిర్వహించే ర్యాలీకి తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఉప్పలయ్య,యాకయ్య, రాము, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా తెలంగాణ రక్షణ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు బానోతుశ్రీను సోమవారం మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అంతా కలసి మండలంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం హన్మకొండలో నిర్వహించే బహిరంగసభకు తరలిరావాలని కోరారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం రిలే దీక్షలు'

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యాక్షుడు నకిరకంటి యాకయ్య కోరారు. సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకుల రిలేనిరాహార దీక్షలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి వర్గీకరణను చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బచ్చలి వెంకన్న, జిల్లా కార్యదర్శి వేల్పుల రమేష్, హుస్సేన్, రాజు, ఎల్లయ్య, ఆంజనేయులు, రవీందర్, రంజిత్, రమేష్, అరుణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వసతి గృహంలో కాస్మోటిక్ సామగ్రి పంపిణీ

దంతాలపల్లి: మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహం విద్యార్థులకు గురువారం కాస్మోటిక్ వస్తువులు పంపిణీ చేసినట్టు వార్డెన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో వర్కర్ చక్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సంబరాలు

తొర్రూరు: విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పర్మినేంట్ చేయడంతో సోమవారం పట్టణ కేంద్రంలో టీఎస్ఈఈయూఐఎన్‌టీయూసీ-327 ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చారు. మిఠాయిలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చ భిక్షం మాట్లాడుతూ విద్యుత్ కార్మికులంతా కేసీఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల మధు, గోలి అనిల్‌రెడ్డి, సికిందర్, నాగేశ్వర్‌రావు, విద్యారెడ్డి, వెంకన్న, కుమార్, సురేందర్, సందీప్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

తొర్రూరు: టీఆర్ఎస్ మాటేడు, వెలికట్ట గ్రామ కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.సీతారాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటేడు గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎర్ర సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా నకిరెకంటి యాకయ్య, కార్యదర్శిగా తాళ్ల బుచ్చయ్యలను ఎన్నుకున్నారు. వెలికట్ట గ్రామశాఖ అధ్యక్షుడిగా తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, ఉపాధ్యక్షుడిగా జాటోతు బోజ్యా, కార్యదర్శిగా బందు యాకయ్యలను ఎన్నుకున్నారు. కాగా, నేడు పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అమ్మాపురం, వెంకటాపురం గ్రామాల్లో పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

తొర్రూరు: మండలంలోని వెలికట్ట గ్రామంలో కులం పేరుతో దూషించిన గుర్రం మోహన్‌రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు తొర్రూరు డీఎస్పీ జి.రాజారత్నం తెలిపారు. సోమవారం గ్రామంలో విచారణ చేసిన అనంతరం మాట్లాడుతూ వెలికట్ట గ్రామానికి చెందిన బందు మదార్‌ను నిందితుడు కులం పేరుతో దూషించడంతో సోమవారం కేసు నమోదు చేశామన్నారు. డీఎస్పీ వెంట తొర్రూరు ఎస్సై డి.రమణమూర్తి, సిబ్బంది ఉన్నారు.

'విద్యార్థులు సంస్కారవంతులుగా ఎదగాలి'

తొర్రూరు: విద్యార్థులు సంస్కారవంతులుగా ఎదగాలని సామాజిక సేవా కార్యకర్త బంక మాణిక్యరావు కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి సంస్కృతిక ప్రదర్శనలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వేణుమాధవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'హరితహారం'పై నిర్లక్ష్యమేలా..!

- ఖాళీగా గుంతలు
- నాటిన మొక్కల సంరక్షణేది..?
- నీరు గారుతున్న ప్రభుత్వ లక్ష్యం

చిన్నగూడూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం పథకం మండలంలో ఆర్భాటంగా సాగింది. అధికారుల మొక్కుబడి పనితీరు మూలన నాటిన మొక్కలు నాటిన కొద్దిరోజులకే ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. సాక్షాత్తు డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ స్వగ్రామంలోనే మొక్కల సంరక్షణ కరువై పథకం లక్ష్యం నీరుగారుతోంది. ఓ వైపు నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేయాలని ఉపన్యాసాలిస్తున్నా అధికారుల్లో హరితహారాన్ని మమ అనిపిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉగ్గంపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారం కిందట నాటిన మొక్కలు సంరక్షణ లేక మొక్కలు ఎండిపోయి తీసిన గోతులు దర్శనమిస్తుండగా మరికొన్ని చోట్ల ఈజీఎస్ అధికారులు తవ్వించిన ఖాళీ గుంతలు వెలవెలబోతున్నాయి. హరితహారం పేర లక్షలు ఖర్చు చేస్తున్న అధికారులు మొక్కల రక్షణ గాలికి వదిలేస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం కాగితపు లెక్కలకే పరిమితం అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.




ఉగ్గంపల్లిలో పర్యవేక్షణ లేక ఎండిపోయిన మొక్కలు, నర్సింహులపేట హైస్కూల్‌లో నిరుపయోగంగా పడేసిన హరితహారం మొక్కలు

నర్సింహులపేటలో...

నర్సింహులపేట: మండలంలోని హైస్కూల్‌లో మూడవ విడత హరితహారం పథకంలో భాగంగా మొక్కలు నాటేందుకు వివిధ రకాల సుమారు వంద మొక్కలను సిద్ధం చేశారు. వారం రోజుల నుంచి మొక్కలు నాటకపోవడంతో పాఠశాల స్టాఫ్‌రూం ఎదురుగా నిరుపయోగంగా పడేయడంతో ఎండ తీవ్రతకు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో మొక్కలు నాటి ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

ఘర్షణ కేసులో ముగ్గురి రిమాండ్

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం, బీరిశెట్టిగూడెంలో ఇటీవల చోటు చేసుకున్న ఘర్షణలో ముగ్గురిపై కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

దివ్యాంగులకు బస్ పాస్‌ల పంపిణీ

దంతాలపల్లి: మండల కేంద్రంలోని స్వయం కృషి మండల సమాఖ్య కార్యాలయంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ చేసినట్టు సెర్ప్ డీఆర్‌డీఏ ఎంఎస్-ఏపీఎం ఎంజే బెనర్జి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పాస్‌లు అందిస్తామన్నారు. సదరన్ పత్రం, ఆధార్ జీరాక్స్‌తో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది వెంకన్న, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు అమానుషం

తొర్రూరు: సిరిసిల్ల జిల్లాలో పర్యటనకు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రచారి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచడం దారుణమన్నారు. సమావేశంలో గుండాల నర్సయ్య, తాళ్లపల్లి భిక్షం, గాండ్ల సంజీవ, నడిగడ్డ శ్రీనివాస్, తండా రవి, సోమా రాజశేఖర్, కుశాల్, గజానంద్, రామ్మూర్తి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని తొర్రూరు సీడీపీవో శిరీష సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని సకాలంలో పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయ, వినోద తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళి

చిన్నగూడూరు: అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందిన గుండంరాజుపల్లి సర్పంచ్ మేడ వెంకటమ్మ పార్థివదేహానికి స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గూడిపూడి నవీన్ పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఆమె కుటుంభసభ్యులను పరామర్శించారు. నర్సింహులపేట,మరిపెడ,చిన్నగూడూరు గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ శ్రేణులు మూల మురళిధర్ రెడ్డి,రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు డిఎస్.రవిచంద్ర, టేకుల యాదగిరి రెడ్డి, వల్లూరి క్రిష్ణరెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



గుండంరాజుపల్లి సర్పంచ్ వెంకటమ్మ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

మరిపెడలో...

మరిపెడ మండలం వీరారం మాజీ సర్పంచ్ గుగులోతు బిక్యా అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నవీన్‌రావు, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాలునాయక్, ఎంపీపీ తాళ్లపల్లి రాణి పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వం'



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భట్టూనాయక్

నర్సింహులపేట: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యను పూర్తిగా విస్మరిస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోతు భట్టూనాయక్ విమర్శించారు సోమవారం మండల కేంద్రంలోని దేవస్థానం ఆవరణలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీల వర్షం కురిపించినప్పటికీ అమలులో విఫలమయ్యారన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు సర్పంచ్ పదవి నుంచి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీతోనే పదవి యోగం వచ్చిందని గుర్తు చేశారు. అలాంటి నాయకుడు కాంగ్రెస్ ఓట్లతో గెలవలేదు అనడం విడ్డూరంగా ఉందన్నారు. డోర్నకల్ నియోజకరవర్గంలో ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ బెదిరింపు రాజకీయాలు మాని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాహుల్ యువసేనా జిల్లా అధ్యక్షుడు వంగవీటి నరేష్, జీ.శంకర్, డప్పుకాటి వెంకన్న, అలువాల శ్రీను, యాకయ్య, ఉప్పలయ్య, వెంకన్న, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



టీఆర్‌ఎస్‌కే నగరపంచాయతీ చైర్మన్ పదవి

నర్సంపేట : వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్ పదవిని టీఆర్‌ఎస్ కైవసం చేసుకుంది. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం 11గంటలకు ఎన్నిక నిర్వహించారు. ఎన్నిక సమయానికంటే ముందే కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం అందించిన బీ-ఫామ్‌ను ఎన్నికల అధికారికి అందజేశారు. నగర పంచాయతీకి 10:30గంటలకు 15మంది టీఆర్‌ఎస్ కౌన్సిలర్లు చేరుకోగా 10:40 గంటలకు ఐదుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు చేరుకున్నారు. టీఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీ నుంచి గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్ల పేర్లను ఎన్నికల ప్రత్యేకాధికారి పూల్‌సింగ్‌చౌహాన్ చదివి వినిపించారు. అనంతరం 11గంటలకు చేతులేత్తే పద్ధతిలో ఎన్నికను నిర్వహించారు. మొదట కాంగ్రెస్ నుంచి చైర్మన్ అభ్యర్థిగా పాలాయి శ్రీనివాస్‌కు మద్దతు తెలిపే సభ్యులు చేతులెత్తాలని కోరగా ఐదుగురు కౌన్సిలర్లు చేతులెత్తారు. అనంతరం నాగెల్లి వెంకట్‌నారాయణను 3వ వార్డు కౌన్సిలర్ నాయిని నర్సయ్య బలపర్చారు. వెంకట్‌నారాయణకు మద్దతు తెలిపే వారు చేతులెత్తాలని ఎన్నికల అధికారి కోరగా 15మంది టీఆర్‌ఎస్ కౌన్సిలర్లు చేతులెత్తడంతో కాంగ్రెస్ అభ్యర్థి కన్న 10 ఓట్లు అధికంగా ఉండడంతో టీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్‌నారాయణగౌడ్ చైర్మన్‌గా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. రంజిత్‌రెడ్డి ఏ-ఫామ్, బీ-ఫామ్ అందజేసి అనెగ్జర్-3పత్రాన్ని సమర్పించక పోవడంతో కాంగ్రెస్ విప్ చెల్లకుండా పోయిందని ఆయన తెలిపారు. అనంతరం వెంకట్‌నారాయణగౌడ్‌కు ధృవీకరణ పత్రాన్ని పూల్‌సింగ్‌చౌహాన్ అందజేశారు. గతంలో కాంగ్రెస్ ఆధీనంలో ఉన్న నగర పంచాయతీ నేడు టీఆర్‌ఎస్ వశమైంది.



వెంకట్‌నారాయణగౌడ్‌కు ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి పూల్‌సింగ్‌చౌహాన్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్ టౌన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ ప్రీతిమీనా సూచించారు. కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే ఈ వేడుకల్లో సభావేదిక, భారీ కేడ్లు, పూల అలంకరణ, శామియానాలు, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. సభావేదిక వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఈఈ ని ఆదేశించారు. ప్రభుత్వంచే జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలిపే స్టాళ్లు, ఫ్లెక్సీల శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఒంటరి మహిళ, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీ, వ్యవసాయ, ఉద్యానవనాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గుడుంబా మానేసిన లబ్ధిదారులకు ఎక్సైజ్ శాఖ అందిస్తున్న పునరావాస వివరాలతో కూడిన శకటాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంక్షేమ పథకాల వివరాలతో కరపత్రాలు ముద్రించి స్టేడియంకు వచ్చిన వారికి పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ దామోదర్‌రెడ్డి, డీఆర్వో రాంబాబు, డీఆర్‌డీఏ వైవి.గణేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: వాసుకి
ఎస్-2 సినిమాస్: ఫిదా, మాయామాల్, మున్నా మైకేల్, శమంతకమణి, డున్‌కిర్క్
ఎస్-2 సినిమాస్: నిన్నుకోరి, దండుపాళ్యం-2, వార్ ఫర్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్
వెంకట్రామ: దండుపాళ్యం-2
రాధిక: డీజే దువ్వాడ జగన్నాథమ్
రామ్: ఫిదా
లక్ష్మణ్: ముబారకన్ (హింది)
జెమిని స్క్రీన్-1: గౌతమ్‌నంద
జెమిని స్క్రీన్-2: శమంతకమణి
రామకృష్ణ: నాకు నేనే

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: గౌతమ్‌నంద
శ్రీ విజయ: నిన్నుకోరి
శ్రీదేవి మాల్: నిన్నుకోరి, గౌతమ్‌నంద
శ్రీదేవి మాల్: దండుపాళ్యం-2, ఫిదా, వాసుకి
శ్రీదేవిమాల్: మున్నా మైకేల్, డున్‌కిర్క్

కాజీపేట

భవాని: ఫిదా
శాంభవి:గౌతమ్‌నంద

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : నిన్నుకోరి
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : దండుపాళ్యం-2
శ్రీనివాస : వైశాఖం

కేసముద్రం

మోహన్ : ఫిదా

మరిపెడ

వెంకటేశ్వర: పెళ్లికి ముందు ప్రేమకథ
లక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం
శాంతి : ఆరడుగుల బుల్లెట్

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : గౌతమ్‌నంద
వెంకటేశ్వర : నిన్నుకోరి

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధు మిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఖతర్నాక్ కి'లేడీ' ఆటకట్టు

ఫేస్‌బుక్‌లో మోసాలకు పాల్పడుతున్న మాయలేడి ప్రత్యూషరెడ్డి అరెస్టు

కానిస్టేబుల్‌గా చెప్పుకుంటూ పలువురి నుంచి డబ్బుల వసూళ్లు

రూ.24వేలు, ద్విచక్ర వాహనం, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న డబ్బు, వస్తువులు



సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యూషను అరెస్టు చూపుతున్న పోలీసులు

వరంగల్ అర్బన్ క్రైం: పోలీసు కానిస్టేబుల్ పేరుతో ఫేస్‌బుక్‌లో పలువురిని బురిడీ కొట్టిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఓ మాయలేడిని పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పోలెపల్లి ప్రత్యూషరెడ్డి ఫేస్‌బుక్‌ను ఆధారం చేసుకొని దర్జాగా మోసాలకు తెగబడిన వైనం ఆశ్చర్యం గొలుపుతోంది. తాను పోలీసు ఉద్యోగం చేస్తున్నానని... చాలా కష్టాల్లో ఉన్నానని... కొంత డబ్బు సహాయం చేస్తే తిరిగి కొద్ది రోజుల్లో ఇస్తానని నమ్మబలుకుతూ ఆమె అనేక మంది నుంచి డబ్బులు దండుకుని టోపీ పెట్టినట్టు తేలింది. బాధితుల ఫిర్యాదుతో హన్మకొండ సుబేదారి పోలీసులు సోమవారం ఆమెను అరెస్టు చేసి రూ.24వేల నగదుతో పాటు ద్విచక్రవాహనం, 7సెల్‌ఫోన్లు, రెండు పోలీసు యూనిఫాంలు, నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

హన్మకొండ సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో సీఐ అనుముల శ్రీనివాస్ సోమవారం మీడియా ముందు నిందితురాలిని ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. ఖమ్మంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యూష ఎంకాం పూర్తి చేసింది. ఆరు సంవత్సరాల క్రితమే ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేసి గోదావరిఖనికి చెందిన దళిత యువకుడిని ప్రేమవివాహం చేసుకుంది. ఆమె తల్లిదండ్రులు నిరాకరించడంతో హన్మకొండలో అద్దెకు ఉండేవారు. ఇద్దరి మధ్య కొన్ని రోజులకు వివాదం తలెత్తడంతో విడిపోయారు. ఆ తర్వాత విశాఖపట్నంకు చెందిన ఈశ్వర్‌రావును ప్రేమ వివాహం చేసుకుంది. ఇద్దరు వరంగల్‌కు వచ్చారు. ఈ క్రమంలో ప్రత్యూష సులభంగా డబ్బు సంపాదించే దారులను వెతకడం మొదలుపెట్టింది.

మోసాల పరంపర..

ఫేస్‌బుక్‌లో ముందుగా విశాఖపట్నంకు చెందిన సుబ్బు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆర్పీఎఫ్‌లో ఎస్ఐగా పరిచయం చేసుకున్నాడు. వాస్తవానికి అతడు కూడా నిరుద్యోగే. డబ్బు సులువుగా సంపాదించేమార్గం కావాలని ప్రత్యూష కోరడంతో నకిలీ పోలీసు అవతారం ఎత్తితే సరిపోతుందని సలహా ఇచ్చాడు. దీంతో ఆమె నకిలీ పోలీసు అవతారం ఎత్తి ఫేస్‌బుక్‌లో మోసాలకు తెరతీసింది. బాపూజీ నగర్‌లో తెలిసినవారి సహాయంతో ఆధార్‌కార్డు తీసుకుంది. ఫేక్ అడ్రస్‌పై ద్విచక్ర వాహనం కొనుగోలు చేసింది. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్నట్టు రెండు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, రెండు పోలీసు యూనిఫాంలను తీసుకుంది. అనేక మందికి ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతూ ఫ్రెండ్స్‌ను చేసుకునేది. అడిగిన వారికి సెల్ నెంబర్లు ఇస్తూ చనువుగా మాట్లాడేది. కొద్దిరోజులకు తనకు రోడ్డు ప్రమాదం జరిగిందని, ఆస్పత్రికి వెళ్లేందుకు డబ్బులు అవసరం ఉన్నాయని నమ్మిస్తూ అర్జెంట్‌గా డబ్బులు కావాలని నమ్మించేది. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా మంది వద్ద డబ్బులు గుంజినట్టు సీఐ చెప్పారు.

జగిత్యాల జిల్లా పెగడపెల్లికి చెందిన బొమ్మెన అనిల్ దుబాయ్‌లో ఉంటున్నాడు. అతడితో ప్రత్యూషరెడ్డి తాను సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానని పరిచయం చేసుకుంది. కొద్ది రోజుల తర్వాత రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగిలిందని మెడికల్ కట్టుకట్టుకుని డబ్బులు సహాయం చేయాలని ఫేస్‌బుక్‌లో నమ్మించింది.దీంతో అనిల్ మానవతా హృదయంతో తన తమ్ముడు స్వామి అకౌంట్‌లో డబ్బులు వేసి వెస్టన్ మనీ ట్రాన్స్‌ఫర్ నుంచి డ్రాచేసి ఆర్ట్స్ కళాశాల వద్ద రెండు మాసాల క్రితం రూ.70వేల నగదును ఇచ్చాడు. అయితే వాయిదా ప్రకారం డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో పాటు సెల్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో వారికి అనుమానం వచ్చింది.

ఈ ఘటనపై జూలై 8న అనిల్ సోదరుడు స్వామి సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు చాలా రోజుల పాటు దర్యాప్తు చేసి చివరికి సోమవారం అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిజం ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రత్యూషరెడ్డి నుంచి సుమారు రూ.2లక్షల సొత్తు, నగదుతో పాటు ఏటీఎం కార్డులు, రెండు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితురాలిని రిమాండుకు తరలిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ సతీష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యూష వలలో పోలీసులు..!



ఫేస్‌బుక్ ఆధారంగా రెండు ఏటీఎంల ద్వారా డబ్బులు వాడుకుంటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా మందిని మోసం చేసినట్టు పోలీసులు కనుగొన్నారు. ప్రధానంగా పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు, బ్యాంకు సిబ్బంది పడ్డట్టు పోలీసులు గుర్తించారు. కానీ, విచారణాధికారులు విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డట్టు తెలుస్తోంది. స్నేహం చేసిన వారితో కలివిడిగా ఉండి ఫొటోలు, వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడేదని పోలీసుల విచారణలో వెల్లడించినట్టు సమాచారం. పోలీసు అధికారుల పిస్తోల్‌తో ఫొటోలు దిగడం, స్పెషల్ పార్టీ పోలీసుల ఎస్ఎల్ఆర్ గన్స్ పట్టుకుని ఫొటోలకు ఫోజులివ్వడంపై పోలీసులు సాక్ష్యాలు సేకరించారు. ఫేస్‌బుక్‌లో 1,275 మంది స్నేహితులు ఉన్నట్టు ప్రత్యూష స్వయంగా పేర్కొంది.

పోలీసులకు దొరికిన సమయంలో విశాఖపట్నంలోని ఆమె గదిలో ఏడు సెల్‌ఫోన్లు, 30 సిమ్‌కార్డులు లభించినట్టు విశ్వసనీయ సమాచారం. సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్టు స్నేహితుల ద్వారా తెలుసుకుని హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో పర్యటిస్తూ టెక్నాలజీకి సైతం చిక్కకుండా తప్పించుకుని తిరిగినట్టు పోలీసులు వెల్లడించారు.డైరెక్టు సెల్ నుంచి వాట్సాప్, ఫేస్‌బుక్ వాడితే పోలీసులకు బుక్ అవతామని గుర్తించి ఒక సెల్ నుంచి సిమ్ కార్డు లేకుండా మరో సెల్‌తో నెట్‌వర్క్‌ను వినియోగించింది. విశాఖపట్నంలో ఫ్రీ వైఫై ఉన్న ప్రదేశానికి చేరుకుని సోషల్ మీడియాను వాడుకునేది. 22 రోజులుగా సుబేదారి పోలీసులకు కొరకరాని కొయ్యగా మారింది. చివరికి పోలీసు సైబర్ శాఖ సహాయంతో విశాఖపట్నంలోని గోదావరి కాలనీలో అరెస్టు చేసి తీసుకొచ్చినట్టు సమాచారం. ఇంకా ప్రత్యూషరెడ్డితో ఎవరికి సంబంధాలు ఉన్నాయి? ఎన్ని బ్యాంకుల్లో అకౌంట్స్ కలిగి ఉందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

■ ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

'వరంగల్ జిల్లా' వైపే మొగ్గు?

రూరల్ జిల్లా రద్దు అవుతుందని ప్రచారం

కలెక్టరేట్‌కు ఇబ్బందిగా భౌగోళిక స్వరూపం

జయశంకర్‌లో కలుస్తామంటున్న 'పరకాల'

సీఎం తుది నిర్ణయంపైనే అందరి చూపు..

వరంగల్ రూరల్ జిల్లా కలెక్టరేట్ కొట్లాట అసలుకే మోసం తెచ్చేలా మారింది. రూరల్ జిల్లా కలెక్టరేట్ అంశంపై చర్చ జరుగుతుండగానే.. పూర్తిగా జిల్లానే రద్దు చేసి తమను సమీప జిల్లాలో కలపాలనే డిమాండ్ ముందుకు రావడం కలకలం రేపుతోంది. గత ఏడాది అక్టోబర్‌లో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలు, వర్ధన్నపేట నియోజకవర్గంలోని రెండు మండలాలు, పరకాలలోని ఐదు మండలాలు, పాలకుర్తిలోని ఒక మండలం, భూపాలపల్లిలోని ఒక మండలంతో మొత్తం 15 మండలాలతో కలిపి వరంగల్ రూరల్ జిల్లాను ఏర్పాటు చేశారు.

జిల్లా ఆవిర్భావం నుంచే పాత పరకాల తాలుకాను రెవెన్యూ డివిజన్‌గా చేయాలంటూ ఆందోళనలు కొనసాగుతూ వస్తున్నాయి. ప్రస్తుతం రూరల్ కలెక్టరేట్‌ను అర్బన్ జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్న నేపథ్యంలో పరకాలను జయశంకర్ జిల్లాలో కలపాలంటూ స్థానిక నేతలు కొత్త వాదనను ముందుకుతెచ్చారు. పరకాలలో కలెక్టరేట్ ఏర్పాటు కాకపోవడం, రెవెన్యూ డివిజన్ డిమాండ్ బలంగా ఉండడంతో పరకాలను రెవెన్యూ డివిజన్ చేస్తూ రూరల్ జిల్లా నుంచి వేరు చేసి జయశంకర్ జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే ధర్మారెడ్డి సైతం ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని వరంగల్ రూరల్ జిల్లాలో కలిపి, పరకాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలిపితే సమస్య సద్దుమణిగిపోతుందని వాదిస్తున్నారు.

అయితే ఈ మార్పులు జరిగితే రాయపర్తి మండలం జనగామ జిల్లాకు, శాయంపేట మండలం జయశంకర్ జిల్లాకు, నెక్కొండ, ఖానాపురం మండలాలు మానుకోటకు వెళ్లే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జిల్లాలో మిగిలిన నర్సంపేటను వరంగల్ అర్బన్‌లో కలుపడం ద్వారా వరంగల్ ఒకటే జిల్లాగా మార్చవచ్చనే ప్రచారం జోరందుకుంది.

మొదటి నుంచే సమస్య..

కొత్త జిల్లాల ఆవిర్భావం నాటి నుంచే వరంగల్ రూరల్ జిల్లా మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఐదు భాగాలుగా చేయడం తథ్యమని భావించిన తరుణంలో నగరం కేంద్రంగా వరంగల్, హన్మకొండ జిల్లాలు ఏర్పాటు చేస్తామని పేర్కొంటూ తొలి ముసాయిదాను ప్రభుత్వం విడుదల చేసింది. నేతల మధ్య ఆధిపత్య పోరు కారణంగా ఆ ప్రతిపాదన వెనక్కిపోయింది. ఆ తర్వాత వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు తెరపైకి తెచ్చి రూరల్ జిల్లాకు కేంద్రం ఎక్కడో పేర్కొనకుండానే జిల్లా ఏర్పాటు చేశారు. ఇప్పుడు అదే అధికార పార్టీకి పెద్ద తలనొప్పిని తెచ్చిపెట్టింది. జిల్లా కేంద్రాన్ని తమ దగ్గర ఏర్పాటు చేయాలంటే... తమ దగ్గరంటూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నేతలు, సంఘాలు విడిపోయి నెల రోజులుగా ఆందోళనలను తీవ్రతరం చేశారు.

జిల్లాలో పరిస్థితి చేయి దాటిపోయేలా ఉందనే విషయాన్ని గ్రహించిన అధినేత సమస్యను సద్దుమణిగేలా చేసేందుకు ప్రయత్నం చేశారు. రూరల్ కలెక్టరేట్‌ను అర్బన్ జిల్లాలోనే కొనసాగించేందుకు రంగం సిద్ధం చేశారు. ఒకే నగరంలో రెండు కలెక్టరేట్లు ఉండడం మూలంగా రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో కేసీఆర్ ఆ దిశగా ఆలోచన చేశారు. అర్బన్ జిల్లాలోని లక్ష్మీపురం రెవెన్యూ గ్రామ శివారులోని ఆజంజాహి మిల్లుకు సంబంధించిన 27 ఎకరాల స్థలంలో కలెక్టరేట్ నిర్మించడానికి రూరల్ జిల్లా ఎమ్మెల్యేలు, నేతలంతా సరే అనడంతో సీఎం కేసీఆర్ సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

రహస్యంగా సర్వే..

ఆజంజాహిలో కలెక్టరేట్ నిర్మించడానికి జిల్లా నేతలంతా సమ్మతించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా మళ్లీ సమస్య మొదటికి తెచ్చింది. అర్బన్‌లోని తూర్పు నియోజకవర్గాన్ని కలిపే అంశం తెర మీదకి రావడంతో హన్మకొండ ప్రాంతంలోని కొన్ని సంఘాలు ఆందోళన బాట పడతామంటూ బయలుదేరారు. వరంగల్ నగరంలోని నేతలు మాత్రం కలెక్టరేట్ రావడం ద్వారా అభివృద్ధి చెందుతుందని అంటుండగా, దీన్ని మళ్లీ రచ్చ చేసి లబ్ధి పొందడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నట్టు నిఘా సంస్థలు నివేదికలో పేర్కొన్నట్టు తెలిసింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రెండు రోజులుగా నిఘా సంస్థలు, వరంగల్ రూరల్ జిల్లాలో ఈస్ట్‌ను కలిపితే ఎలా ఉంటుందనే అంశంపై సర్వే చేసినట్టు తెలిసింది. ఈ సర్వేలో ఈస్ట్‌తో కూడిన జిల్లాకు అనుకూలంగానే రావడంతో ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్టు తెలిసింది.

మంథని ఎమ్మెల్యే సతీమణికి గాయాలు

కమలాపూర్ బ్రిడ్జి వద్ద

పుట్ట శైలజ వాహనాన్ని ఢీకొన్న లారీ



ప్రమాదానికి గురైన పుట్ట శైలజ వాహనం

కృష్ణకాలనీ(భూపాలపల్లి): మంథని ఎమ్మెల్యే సతీమణి, మంథని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్ట శైలజ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పగాయాలకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి. వరంగల్‌లో బంధువుల వివాహానికి ఆదివారం హాజరైన ఆమె రాత్రి తిరుగు ప్రయాణమైంది. ఈ క్రమంలో భూపాలపల్లి సమీపంలోని కమలాపూర్ బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో నుంచి శైలజతో పాటు డ్రైవర్ మహేష్ స్వల్పగాయాలతో బయటపడ్డారు.

బైక్‌తో భార్యను ఢీకొట్టి హతమార్చిన భర్త



సుమలత మృతదేహం

ములుగు టౌన్ (జయశంకర్ జిల్లా) : అనుమానమే పెనుభూతమై ఓనిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కడవరకు కంటికి రెప్పలా కాపాడుకుంటూ కలిసి జీవిస్తానని ప్రమాణం చేసిన భర్త ద్విచక్ర వాహనంతో ఢీకొట్టి భార్యను కడతేర్చిన సంఘటన ములుగులో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన బొంతలయాదయ్య-సుమలతకు ఆరేళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు పిల్లలు కలిగారు. బతుకు దెరువు కోసం గత ఏడాది ములుగుకువచ్చిన దంపతులు ఎస్ఎస్ బ్రాం దీ షాపు సమీపంలో చిన్న హోటల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.

అయితే భర్త యాదగిరి అనుమానంతో సుమలతను నిత్యం వేధిస్తుండేవాడు. ఇరువురి మధ్య జరుగుతున్న గొడవలతో గత కొన్ని మాసాలుగా దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం యాదగిరి భార్య సుమలతకు ఫోన్ చేసి తాను పురుగుల మందు తాగానని అనడంతో వెంటనే ఏరియా వైద్యశాలకు వెళ్లి విచారించింది. అక్కడ యాదగిరి లేకపోవడంతో తమ హోటల్‌కు వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఆ పరిసరాల్లో కాపు కాసిన యాదగిరి ద్విచక్ర వాహనంపై అతి వేగంగా వచ్చి సుమలతను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సుమలతను 108 వాహనంలో స్థానిక ఏరియా వైద్యశాలలో చేర్పించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స చేస్తుండగా సుమలత మృతి చెందింది. ఈ ఘటనపై ములుగు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నీ ఇచ్చేది చెట్టమ్మ తల్లి

చెట్లతోనే మానవాళి మనుగడ

శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్

ఎలుకుర్తి, ఆరెపల్లి గ్రామాల సర్పంచ్‌లకు స్వామిగౌడ్ అభినందన



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్

గీసుగొండ (వరంగల్ రూరల్ జిల్లా) : అడగనిదే అమ్మ కూడా అన్నం పెట్టదు... కానీ, అడగకుండానే అందరికి అన్నీ ఇచ్చేది చెట్టమ్మ తల్లి అని శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. మండలంలోని ఆదర్శ గ్రామమైన ఎలుకుర్తి హవేలిలో సోమవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటి రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్వామిగౌడ్ పాల్గొని మాట్లాడారు.

చెట్లతోనే మానవాళి మనుగడ కొనసాగుతందని వాటి ప్రాముఖ్యతను వివరించారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ కోసం మూడో విడత హరితహారం ద్వారా ఈ సంవత్సరం 4కోట్ల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో ప్రతీ ఒక్కరు భాగస్వాములై పది మొక్కలు నాటాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా నిలుస్తున్న ఎలుకుర్తి, ఆరెపల్లి గ్రామాలకు తన నిధులనుంచి రూ.5లక్షల చొప్పున మంజూరు చేయిస్తానని స్వామిగౌడ్ హామీ ఇచ్చారు. ఎలుకుర్తి, ఆరెపల్లి గ్రామాల సర్పంచ్‌లు భీమగాని సౌజన్య, తుమ్మనపల్లి శ్రీనివాస్‌ను అభినందించారు. రాజకీయాలతో ప్రమేయం లేకుండా గ్రామాల అభివృద్ధికి ప్రజలందరు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, బేవరేజస్ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారెం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఎంప్లాయీస్ జాక్ సుబ్బారావు, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు రత్నవీరాచారి, ఎంపీపీ ముంత కళావతి, జడ్పీటీసీ ఆంగోతు కవిత, వైస్‌ఎంపీపీ కామని భాస్కర్, సర్పంచ్‌లు భీమగాని సౌజన్య, శ్రీనివాస్, ఎంపీడీవో సాయిచరణ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీవో మోహన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు సద్ది తిరుపతిరెడ్డి, కక్కెర్ల శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలీస్ ధర్మారావు, కార్యదర్శి పుండ్రు జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, నిరక్షరాస్యత నిర్మూలన కోసం ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్ల వేతనాలు పెంచాలని కోరుతూ ఆ సంఘం నాయకులు మండలి చైర్మన్ స్వామిగౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందులో వేల్పుల సురేష్, గోపి తదితరులు ఉన్నారు.

జయశంకర్ జిల్లా ఇన్‌చార్జి డీఈవోగా గౌతమ్

ములుగు సబ్ కలెక్టర్‌కు అదనపు బాధ్యతలు



వీపీ గౌతమ్

భూపాలపల్లిటౌన్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖాధికారిగా ములుగు సబ్ కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ మురళి ఆదేశాలతో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన వరంగల్ రూరల్ జిల్లా డీఈవో నారాయణరెడ్డి ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పుకుని సబ్ కలెక్టర్‌కు చార్జి అప్పగించారు. దీంతో సోమవారం నుంచి సబ్ కలెక్టర్ వీపీ గౌతమ్ అదనంగా విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. నారాయణరెడ్డి రూరల్ జిల్లాలో పనిచేస్తూ ఇక్కడికి రావడానికి పనిభారంగా ఉండడంతో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారింది. దీంతో కలెక్టర్ మురళి ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

కుటుంబ తగాదాలతో వ్యక్తి ఆత్మహత్య

దహన సంస్కారాల కోసం ముందే రూ.25వేలు డ్రా

చనిపోతున్నానని తండావాసులకు చెప్పిన నర్సింహ



నర్సింహ మృతదేహం

గూడూరు రూరల్(మహబూబాబాద్ జిల్లా) : గూడూరు మండలం మచ్చర్ల గ్రామ శివారు రేగడితండాకు చెందిన బానోత్ నర్సింహ (50) అనే వ్యక్తి కుటుంబ తగాదాలతో సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బానోత్ నర్సింహ, భార్య రాజమ్మ, కుమారులు నాగుర్ బాబు, దేవీలాల్‌ల మధ్య కొంతకాలంగా తగాదాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం కొడుకులు తనను పట్టించుకోవడం లేదని నర్సింహ గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కోపోద్రిక్తులైన భార్య రాజమ్మ, చిన్న కుమారుడు దేవీలాల్ ఘర్షణ పడి చేయి చేసుకున్నారు. ఇదిలా ఉండగా నేను చనిపోతున్నానని గ్రామంలో పలువురికి చెప్పి బ్యాంకు నుంచి రూ.25వేలు డ్రా చేశాడు. దహన సంస్కారాల కోసం ఉపయోగించే సామగ్రి, బ్యాంకులో విడిపించిన డబ్బులను తీసుకుని నేరుగా ఇంటికి వెళ్లి కేసముద్రంలో ఉండే కూతురు భర్త లక్‌పతికి చనిపోతున్నానని, బీరువాలో ఉన్న డబ్బులు దహన సంస్కారాలకు వినియోగించాలని తెలిపాడు. దీంతో అల్లుడు లక్‌పతి తండాకు వచ్చేసరికి నర్సింహ ఉరేసుకున్నారు. ఈ సమాచారాన్ని అల్లుడు కుటుంబ సభ్యులకు చేరవేశాడు. ఈ ఘటనపై పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

నేడు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పర్యటన

మట్టెవాడ(వరంగల్) : వరంగల్ అర్బన్ జిల్లాకు మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి రానున్నారు. నగరంలో జరిగే హరితహారం, ప్రపంచ ఆటో డ్రైవర్ల బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఉదయం 8.30 గంటలకు జనగామ రవాణా శాఖ కార్యాలయంలో హరితహారంకార్యక్రమంలో మొక్కలు నాటుతారు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. 11.45 గంటలకు వరంగల్ అర్బన్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. 12.30 గంటలకు ఆర్టీసీ జోనల్ స్టాఫ్‌ట్రైనింగ్ కార్యాలయంలో మొక్కలు నాటుతారు. ఒంటిగంటకు ఆటోడ్రైవర్ల బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేటలో హరితహార కార్యక్రమంలో పాల్గొంటారు.

రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాట్లు

మంత్రి మహేందర్‌రెడ్డి మొదటి సారిగా వరంగల్ రవాణా శాఖ కార్యాలయానికి రానున్నారు. ఇందుకుసంబంధించి కార్యాలయ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను మంత్రి నాటనున్నారు. కార్యాలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీటీసీ శివలింగయ్య తెలిపారు.

గాంధీ ఆస్పత్రి లో బాలిక ప్రసవం

హైదరాబాద్ : చదువుకోవాల్సిన బాలిక తల్లి అయింది. పెళ్లి చేసుకుంటానని బాలుడు మోసం చేయడంతో గాంధీ ఆస్పత్రిలో శిశువుకు సోమవారం జన్మనిచ్చింది. ఆస్పత్రి సిబ్బంది అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుసకు మేనబావ అయిన బాలుడిపై కేసు నమోదు చేశారు. వరంగల్ జిల్లాకు చెందిన బాలిక తల్లిదండ్రులు వెంకటాపురం వచ్చి నివసిస్తున్నారు. బాలిక ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. మేనమామ కుమారుడు ఆమెపై కన్నేసి మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడు. తాము బంధువులమని.. బాలికను వివాహం చేసుకుంటామని.. కేసు నమోదు చేయవద్దని మైనర్ల తల్లిదండ్రులు పోలీసులను కోరారు.

కలెక్టరేట్ కోసం కొనసాగుతున్న ఆందోళనలు

వర్ధన్నపేటలో ఆరో రోజుకు చేరిన దీక్షలు ● నర్సంపేటలో టీడీపీ ఒక రోజు దీక్ష

వరంగల్ రూరల్, ఆంధ్రజ్యోతి : వరంగల్ రూరల్ జిల్లాలో కలెక్టరేట్ ఏర్పాటు విషయమై ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రమైన వర్ధన్నపేటలో అఖిలపక్షం చేపట్టిన దీక్షలు ఆరో రోజుకు చేరాయి. నియోజకవర్గంలోని మామునూరు వద్ద కలెక్టరేట్ నిర్మాణం చేపట్టాలంటూ వర్ధన్నపేటలో దీక్షలు కొనసాగుతుండగా సోమవారం టీడీపీ నాయకులు తూళ్ల కుమారస్వామితో కలిసి సందర్శించి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లా కేంద్రాన్ని నగర శివారులోని మామునూరు, తిమ్మాపూర్ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అభిప్రాయ సేకరణ జరపకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ జిల్లాల విభజన చేసి ఆటలాడుకుంటుందన్నారు. అలాగే జిల్లా కేంద్రాన్ని నర్సంపేటలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం ఒక రోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మామిండ్ల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ కేంద్రంతో పాటు పర్యాటక, విద్యా కేంద్రంగా ఉందన్నారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు నర్సంపేట కేంద్రంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం రాజకీయంగా ఆలోచించకుండా అన్ని ప్రాంతాలకు కేంద్రమైన నర్సంపేటలో జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

నారాయణపురంలో పహణీ సవరణ ప్రారంభం

కురవి : మండలంలో పహణీల్లో తప్పుల సవరణకు రెవెన్యూశాఖ సర్వే గ్రామాల్లో కొనసాగుతోంది. ఇప్పటికే సూదనపల్లి, కందికొండ, కంచర్లగూడెం గ్రామాల్లో పహణీ సవరణ పూర్తిచేసిన రెవెన్యూ అధికారులు నారాయణపురంలో సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పహణీ సవరణ(పహణీ ప్యూరిఫికేషన్) అన్ని గ్రామాల్లో జరుగుతోంది. తహసీల్దార్ జన్ను సంజీవ ఈ సర్వేను ప్రారంభించి, వీఆర్వోలకు పలుసూచనలు చేశారు. మండలంలోని 14మంది వీఆర్వోలు, సిబ్బంది సర్వేలో పాల్గొన్నారు. గ్రామంలో 370 సర్వేనెంబర్‌లు ఉండగా, మూడురోజుల్లో పూర్తిచేస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ శేషగిరిస్వామి, ఆర్‌ఐ ఫిరోజ్ పాల్గొన్నారు.

పబ్లిక్ వాయిస్..

వృథా నీటిని మళ్లించాలి



కొల్ల సుదర్శన్, ఫర్టిలైజర్ వ్యాపారి

సీతారామ ప్రాజెక్టులో భాగంగా బయ్యారం పెద్ద చెరువు వృథా నీటిని పాలేరు జలశాయంలో కలిపే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి. అధికారుల లెక్కల ప్రకారం బయ్యారం పెద్ద చెరువులో సుమారు 3టీఎంసీల నీటి నిల్వ సామార్థ్యం ఉండే అవకాశం ఉంది. అంతకుమించిన వృథా నీటిని వెన్నారం, బంగ్లా కాల్వలకు అనుసంధానం చేస్తూ పాలేరు జలాశయానికి మళ్లిస్తే నీరు వృథాగా పోకుండా కట్టడి చేసే అవకాశముంది.

- బయ్యారం

హలో.. హలో..

గ్రామ పోలీస్ అధికారులు (వీపీవో)

అహ్మద్‌అలీ, బయ్యారం	94914 01558
వెంకట్రమణ, కొత్తపేట	98485 60129
ఎస్. రవి, గౌరారం	79011 42406
ఎస్. పాపయ్య, కొత్తగూడెం	80967 06782
వేణు, వెంకటాపురం	91773 36144
యాకూబ్, ఉప్పలపాడు	88865 23527
మోహన్, ఇర్సులాపురం	87903 85326
సురేష్, కంబాలపల్లి	73827 16126
రాము, బాలాజీపేట	99487 92785

- బయ్యారం

ఆస్పత్రి సమాచారం

మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్‌సాగర్, ఆర్‌ఎంవో డాక్టర్ జగదీశ్వర్‌లు అందుబాటులో ఉంటారు. వైద్యులు చంద్రశేఖర్, సురేందర్, ఇ.వెంకటేశ్వర్లు, ఈ.వెంకటేశ్వర్లు, బాలునాయక్, సాయిబాబా మానునాయక్, రాజ్‌కుమార్, మధుసూదన్‌రావు, వైదేహి ,శిరీష్‌కుమార్, వినీల్‌రెడ్డిలు ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీలో విధులు నిర్వహిస్తారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్లు కవిత, పూర్ణిమ, వీరన్న, ప్రత్యేక నవజాతశిశువు కేంద్రంలో ప్రమోద్‌రెడ్డి, స్రవంతి, భవానిచక్రవర్తి, రేఖలు వైద్య సేవలందిస్తారు. మంగళవారం డాక్టర్ రాజ్‌కుమార్ అందుబాటులో ఉంటారు.

- మహబూబాబాద్ క్రైం

చాటింపు..

నేడు సీఐటీయూ సమావేశం

డోర్నకల్ : డోర్నకల్ అశోక భవనంలో మంగళవారం సీఐటియూ, అనుబంధ కార్మిక సంఘాల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం మండల కన్వీనర్ దాసరి మల్లేశం తెలిపారు. కార్మికులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మిషన్ కాకతీయ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేయాలి

అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష పార్టీల నిరసన

గార్ల : మిషన్ కాకతీయ పనుల్లో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరపాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం గార్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. తొలుత కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేసి గ్రీవెన్స్‌లో ఐబీ అధికారులు సమాధానం చెప్పాలని కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ, ఎన్డీ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు పట్టుకొని బైఠాయించారు. దీంతో తహసీల్దార్ కల్గజేసుకొని గ్రీవెన్స్‌డేకు ఐబీ అధికారులు గైర్హాజరైన విషయాన్ని ఆందోళనకారులకు తెలిపారు. ఆందోళనాకారులతో చర్చించిన తహసీల్దార్ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ విజిలెన్స్ విచారణ జరిపి అవినీతికి కొమ్ముకాసే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, బిక్కు, శ్రీను, కత్తి సత్యం, కే శ్రీనివాస్, ఈశ్వర్‌లింగం, కే శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మీనారాయణ, జీ సక్రు, మనోహర్ పాల్గొన్నారు.

'చోరీల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి'

బయ్యారం : చోరీల నియంత్రణకు తమ వ్యాపార సముదాయాలు కవర్ చేసేలా రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పరచేందుకు కృషి చేయాలని బయ్యారం ఎస్సై అశోక్ వ్యాపారులకు సూచించారు. సోమవారం బయ్యారంలోని కల్యాణమండపంలో వ్యాపారుస్థులతో సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాగా సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో తమను భాగస్వాములు చేయడంపై పలువురు వ్యాపారుస్థులు భిన్నభిప్రాయం వ్యక్తపరిచినట్లు సమాచారం.

పోలీసుల అదుపులోకి కాంగ్రెస్ శ్రేణులు



కొత్తగూడలో పోలీసుల అదుపులో ఉన్న కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడ : సిరిసిల్ల జిల్లా నేరేళ్ల ఘటన బాధితులకు సంఘీభావంగా సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, రాజం సారంగం, మాలోత్ రావోజీ, బంగారు యాకయ్య, ఇర్ప వెంకన్న, జాడీ వెంకటేశ్వర్లు ఉన్నారు. ప్రభుత్వ అనుమతులు లేని సిరిసిల్ల బహిరంగ సభకు వెళ్ళవద్దని హెచ్చరించి తహసీల్దార్ ఉప్పలయ్య ఎదుట బైండోవర్ చేసి వదిలి వేసినట్టు ఎస్సై సతీష్ తెలిపారు.

కురవిలో...

కురవి : చలో సిరిసిల్ల కార్యక్రమానికి వెళ్లకుండా కురవి కాంగ్రెస్ నాయకులను ఎస్సై అశోక్ ముందస్తు అరెస్ట్ చేశారు. కాగా, కాంగ్రెస్ నాయకులు అవిరె మోహన్‌రావు, వద్దుల ఉపేందర్‌రెడ్డి, బాదావత్ వీరన్నలను ఎస్సై అదుపులోకి తీసుకుని, సాయంత్రం విడిచిపెట్టినట్లు తెలిపారు.

అత్యాచారయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్

కురవి : కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మదాపురం శివారు ఇస్లావత్ తండాలో ఓ వివాహితపై అత్యాచారయత్నం చేసిన ఇస్లావత్ నరేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. నరేష్‌పై 354సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గుడుంబా విక్రయం మానిన ఇద్దరికి జీవనోపాధి

ఒక్కొక్కరికీ రూ.2లక్షల విలువైన 34గొర్రెల పంపిణీ



రాములమ్మ, కనకమ్మలకు గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలో కొన్నేళ్లుగా గుడుంబా తయారుచేస్తూ జీవనం సాగిస్తున్న ఇద్దరికి ఎక్సైజ్ పోలీసులు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించారు. ఎక్సైజ్ ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం...సూధనపల్లి గ్రామానికి చెందిన రామిచెట్టు కనకమ్మ, పోలెబోయిన రాములమ్మలు కొన్నేళ్లుగా గుడుంబా తయారుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ మహిళలను అనేకమార్లు అరెస్ట్ చేసి పరివర్తన తీసుకువచ్చిన ఎక్సైజ్ పోలీసులు తిరిగి గుడుంబా తయారు చేయకుండా ఉపాధి కోసం గొర్రెలను అందించారు. వారిద్దరికి ఒక్కొక్కరికీ రూ.2లక్షల విలువైన 32 గొర్రెలు, 2గొర్రెపోతులను సోమవారం ఎంపీడీవో విజయలక్ష్మి, పశువైద్యాధికారి రాంచంద్రునాయక్‌ల సమక్షంలో అందచేశారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

కురవి : కురవి మండలం స్టేషన్‌గుండ్రాతిమడుగు శివారు బందం కొమ్ముతండాలో ఎక్సైజ్ స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవి తెలిపారు. ఈ దాడుల్లో 9లీటర్ల గుడుంబా ధ్వంసంచేసి, బానోత్ లాల్‌సింగ్, బానోత్ పడ్డియాలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

ఏబీవీపీ బాగ్ కో-కన్వీనర్‌గా దుర్గాప్రసాద్



కొత్తగూడ : కొత్తగూడ బాగ్ కో-కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన గూడూర్ దుర్గా ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్టు జిల్లా కన్వీనర్ ఏనుగండ్ల శ్రావణ్ తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నాయకులు శ్రావణ్, నవీన్, ప్రవీణ్, పాకాల మునీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ కార్పోరేషన్ ఎండీని కలిసిన 'టీఆర్ఎస్'



ఎస్సీ కార్పొరేషన్ ఎండీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

కొత్తగూడ : రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ ఎండీ భూక్య లచ్చిరాంనాయక్‌ను మండలంలోని టీఆర్ఎస్వీ మండల కన్వీనర్ మాలోత్ సంతోష్ నాయక్, టీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సంతోష్‌నాయక్‌లు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని దళితుల సంక్షేమానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

'పంట పొలాల దారి కబ్జా నుంచి కాపాడాలి'

గార్ల : పంట పొలాలకు వెళ్లే దారిని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ సత్యనారాయణపురం రైతులు సోమవారం గ్రీవెన్స్‌డేలో తహసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం అందించిన వారిలో బి.వీరభద్రరావు, రవి, నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, రాము, రాఘవరావు, కిషోర్, హరికృష్ణలు ఉన్నారు.

'సంక్షేమ పథకాలు దళితవాడలకు చేరడం లేదు'

డోర్నకల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళితవాడలకు చేరడం లేదని కేవీపీఎస్ మండల కార్యదర్శి పెంటిక వెంకట్రాములు అన్నారు. డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీలో సమావేశం నిర్వహించగా వెంకటేశ్వర్లు, లక్ష్మీనర్సింహా, గోపాల్, శ్రీను, మహేష్, ప్రతాప్, అజయ్ పాల్గొన్నారు.

సమగ్రవేతన చట్టం తేవాలి : ఐఎఫ్‌టీయూ

గార్ల : అసంఘటితరంగ కార్మికులకు సమగ్రవేతన చట్టం తేవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బిల్లగంటి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎన్డీ కార్యాలయంలో జరిగిన ఐఎఫ్‌టీయు జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి జీ సక్రు, ఐఎఫ్‌టియూ నాయకులు మంగీలాల్, మనోహర్, నగేష్, భద్రు, సురేష్, బికోజీ, సంతోష్, నరేష్, అనిల్, రాందాస్ పాల్గొన్నారు.

బయ్యారంలో రవీందర్‌రెడ్డి వర్ధంతి సభ

బయ్యారం : తెలంగాణ ఉద్యమసారధి, అడ్వకేట్ రూపిరెడ్డి రవీందర్‌రెడ్డి 11వ వర్ధంతిని సోమవారం మండంలోని టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ జయశ్రీ, టీఆర్ఎస్ శ్రేణులు రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, ఆంగోత్ శ్రీకాంత్, వెంకటేశర్లు, వీరన్నలు పాల్గొన్నారు.

'వైద్యసేవలకు ఆటంకాలు సృష్టించవద్దు'

డోర్నకల్ : స్వచ్ఛందంగా స్వంత ఖర్చులతో పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోతు రాంచంద్రునాయక్‌కు అడ్డంకులు సృష్టించడం సరైన పద్ధతి కాదని డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరంసోత్ బిక్నానాయక్ అన్నారు. కాగా, ఈ సమావేశంలో ఆయన వెంట జగదీష్, రామకృష్ణ, లింగయ్య తదితరులు ఉన్నారు.



అంకుశాపూర్ గ్రామ శివారులోని తండాలో బతుకుదెరువుకు వలసబోయిన కుటుంబాల ఇళ్లకు తాళం వేసి ఉన్న దృశ్యం

వలసలతో తండ్లాట

ఉన్నచోట ఉపాధి కరవైంది... దీంతో కుటుంబ పోషణ బరువైంది. ఎవుసం కలిసి రాక.. ఉపాధిహామీ పనులు దొరకక.. ఒకవేళ దొరికినా సకాలంతో కూలిడబ్బులు చేతికందక కూలీలు నరకయాతన అనుభవిస్తున్నారు. మరోవైపు అప్పులభారం తడిసిమోపెడవుతోంది. ఈక్రమంలో చేసేదిలేక జనగామ జిల్లా పరిధిలోని పలు తండాల నుంచి ప్రజలు నెలకు రూ.10వేలు వచ్చినా చాలనుకొని, కూలి పనులను వెతుక్కుంటూ వివిధ నగరాలకు వలసపోతున్నారు. దీంతో ఆయా ఇళ్లలో పసిపిల్లలు, వృద్ధులు జాడ మాత్రమే కనిపిస్తోంది. కాటికి కాళ్లు చాసిన తమకు చిన్న పిల్లలను అప్పగించి, కొడుకులు, అల్లుళ్లు వలస పోయారంటూ తండాలకు చెందిన వృద్ధులు ఆవేదన వెల్లగక్కుతున్నారు. వారి గుండెఘోషపై ప్రత్యేక కథనమిది.

- తరిగొప్పుల మండలంలోని 32 తండాల్లో ప్రజల వలసబాట
- ఉపాధి కరువై.. కుటుంబ పోషణ బరువై..
- కూలిపనులను వెతుక్కుంటూ నగరాలకు పయనం
- అడ్వాన్సులను ఎరగా వేసి, వలసలను ప్రోత్సహిస్తున్న గుంపుమేస్త్రీలు



తరిగొప్పుల (జనగామ జిల్లా)

జనగామ జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల ప్రభావం ప్రజానీకంపై పడుతోంది. ఇందుకు తార్కాణం తరిగొప్పుల మండలంలోని 32 గిరిజన తండాలు. వాటిలో మొత్తం 5000 జనాభా ఉండగా, ఇప్పటిదాకా 2000 మంది వలసెళ్లిపోవడం గమనార్హం. దీంతో ఆయా తండాల్లో చాలా ఇళ్లు తాళాలతో దర్శనమిస్తున్నాయి. కూలిపనుల కోసం రూ.50వేల నుంచి రూ.లక్ష దాకా అడ్వాన్సు పుచ్చుకొని గుంపు మేస్త్రీల వెంట కరీంనగర్, హైదరాబాద్, ముంబై తదితర ప్రాంతాలకు ఎంతోమంది తండావాసులు వెళ్లిపోతున్నారు.

వలసలతో ఎఫెక్ట్ ఈ తండాల్లో..

పంచరాయితండా, మాన్‌సింగ్‌తండా, చింతల్ తండా, పంతులుతండా, గుడిబండతండా, రూప్లతండా, వెంకట్‌తండా, జాటోతుబోజ్యతండా, కొత్త తండా, దేశ్యతండ, భీల్యతండ, జాలుబాయితండ, వాల్యతండ, ఎన్యానాయక్‌తండ, బొత్తలపర్రె, శివుల తండా.

అప్పులు తీర్చేందుకే..

తండాల్లో సాగు కలిసిరాక, ఉపాధి లేకపోవడంతో అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకే వలస వెళ్తున్నట్లు ఎక్కువ మంది గిరిజనులు చెబుతున్నారు. జిల్లాలో మెట్ట ప్రాంతమైన తరిగొప్పుల మండలానికి ఏ ప్రాజెక్ట్‌ల ద్వారా నీరు అందకపోవడంతో వ్యవసాయం లాభసాటిగా లేదు. వర్షాధారంపై ఆధారపడి ఎంతో కొంత సాగు చేస్తే నష్టపోయి అప్పులపాలైన వారు అనేక మంది ఉన్నారు. మరికొందరు ఇళ్ల నిర్మాణం, పెళ్లిలు తదితర కార్యాలకు అప్పులు చేసిన వారున్నారు. తండాల్లో ఉపాధి పనులకు వెళ్లినా గిట్టుబాటుకావడం లేదని, కుటుంబ పోషణకు, అప్పుల తీర్చేందుకు సరిపోవడం లేదని కొందరు తెలిపారు. గుంపు మేస్త్రీల నుంచి ఒకేసారి కొంత పెద్ద మొత్తం అడ్వాన్స్‌గా చేతికి అందుతుండటం కూడా వలసలు వెళ్లేందుకు ఓ కారణంగా తెలుస్తోంది. రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఒకేసారి చేతికొస్తే కుమార్తె పెళ్లికో, అప్పులు తీర్చడానికో ఉపయోగపడుతుందని వారు చెబుతున్నారు.

15 తండాలలో 256 కుటుంబాల వలసబాట

తరిగొప్పుల మండలంలోని తండాలవారీగా వలసవెళ్లిన కుటుంబాల వివరాలు ఇలా ఉన్నట్లు ఆంధ్రజ్యోతి పరిశీలనలో తెలిసింది. జాలుబాయితండ - 22, పంచరాయితండ - 08,మాన్‌సింగ్‌తండ - 24, చింతల్‌తండ -18, పంతులుతండ -14, గుడిబండతండ - 17, రూప్లతండ - 15, వెంకట్‌తండ - 20, జాటోతుబోజ్యతండ - 24, కొత్త తండ - 22 ,దేశ్యతండ - 20, భీల్య తండ - 12 , వాల్యతండ - 08, బొత్తలపర్రె - 22, శివులాతండా నుండి 10 కుటుంబాలు వలస వెళ్లాయి.

కొడుకులున్నా అనాథగా మిగిలాను..



నాకు ఇద్దరు కొడుకులున్నారు. వారికి పెళ్లిలు చేశాను. తండాలో ఎవుసం కలిసి రాక అప్పులపాలైన కొడుకులు బతుకు దెరువుకోసం భార్యాపిల్లలతో కలిసి కరీంనగర్‌కు వలస వెళ్లారు. వృద్ధాప్యంలో నాకు ఆసరాగా నిలుస్తారనుకున్న కొడుకులు అనాథగా వదిలివెళ్లారు. ప్రభుత్వం ఏదైనా కాలువల ద్వారా చిన్న చిన్న చెరువు కుంటలను నింపితే ఎవుసం లాభసాటిగా మారుతుంది. అప్పుడే నా కొడుకులు తండాలోనే ఉండే పరిస్థితి ఉంటుంది.

- బానోతు గుగాని, కొత్తతండా

గుంపు మేస్త్రీలపై కఠిన చర్యలు



నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తులను వలస తీసుకెళ్లడం నేరం. మండలంలో ఎవరైనా గిరిజనులను ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే వలస వెళ్లినవారిని తిరిగి మండలానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటాం. తండాల్లో ఉపాధి పనులు కల్పించేలా చూస్తాం.

- మహ్మద్ సలీం, తహసీల్దార్, తరిగొప్పుల

ఆర్థిక ఇబ్బందుల వల్లే వలస వెళ్తున్నాం



మూడు సంవత్సరాలుగా మా తండా నుంచి వలసలు జరుగుతూనే ఉన్నాయి. మాకు రెండెకరాల భూమి ఉన్నా పంటలు పండటం లేదు. అందుకే బతుకుదెరువుకనీ వలస వెళ్తున్నం. అక్కడే పనిచేసుకుంటూ బతుకుతున్నం.

- భూక్య శ్రీరాములు, పంచరాయితండా

పిల్లల చదువు ఆగమైతాంది..



జనగామ జిల్లాలోనే తరిగొప్పుల మండల ప్రాంతంలో అతి తక్కువ వర్షపాతం నమోదుకావడంతో కరువు ఏర్పడింది. దీంతో తండావాసులు వలసకూలీలుగా మారారు. ఇక్కడ నేను రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. తల్లిదండ్రులు వలస వెళ్లడంతో పాటు పిల్లలను కూడా తమ వెంట తీసుకునిపోతున్నారు. అక్కడ పనులు దొరకనప్పుడు మళ్లీ ఇంటికీ వస్తున్నారు. దీంతో పిల్లలు సరిగ్గా పాఠశాలకు హాజరుకాలేకపోతున్నారు.

- దేశబోయిన రామన్న, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

కరువు మేఘాలు

వర్షాలు లేక రైతుల అయోమయం

చిన్నగూడూరు (మహబూబాబాద్ జిల్లా)



తెగుళ్లుసోకడంతో దెబ్బతిన్న పెసర చేను

చిన్న గూడూరు మండలంలో ప్రస్తుతం పెసర పూత, పిందదశలో ఉండాల్సిన సమయంలో తెగుళ్ల భారిన పడటంతో రైతులు అయోమయనికి గురవుతున్నారు.ముచ్చటా మూడువాగులు కలిగినప్పటికి చెరువుల్లో నీటిజాడ లేక ఈ ఏడాది కనీసం చెరువు,సాగునీటి బావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు సైతం ఇబ్బందులుపడుతున్నారు.చెరువుల్లో నీరు లేక బావురమంటున్నాయి.పలు చెరువుల్లో కనీసం పశువుల దాహర్తీ తీర్చవీలుగాని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో నారుమళ్లు ముదురిపోతున్నాయి. శ్రీరాం సాగర్ ద్వారా జలాలు వదలాల్సిన అధికారులు కనీసం అటువైపుగా చర్యలు తీసుకోకపోవటం మూలన రైతులు ప్రస్తుత ఖరీఫ్ కన్నీళ్ల పర్యంతంగా మారుతోంది.

కాల్వల్లోకి నీళ్లు వదలకపోవడంతో..

ఖరీఫ్ ప్రారంభంలో ఆశాజనకంగా వర్షాలు కురవటంతో సంతోషపడిన రైతులు పెసర,మినుము ఇతర ఆనాస పంటలు వేసుకున్నారు.ఈ నేపథ్యంలో నీరందక పంటలకు తెగుళ్లు సోకి పంట నష్టాన్ని మిగుల్చుతున్నాయి. అదునులో వర్షాలు ముఖం చాటేయడంతో వేసవిని తలపించేలా ఎండల మూలన పత్తి పంట ఎండిపోతోందని రైతులు వాపోతున్నారు. రిజర్వాయర్లలోకి నీరు సమృద్ధిగా వచ్చి చేరుతున్నప్పటికి కాల్వల్లోకి ఇరిగేషన్ అధికారులు నీళ్లు వదలకపోవటం మూలన చెరువులు,కుంటలు వెలవెల బోతున్నాయి. మరిపెడచిన్నగూడూరు మండలాల్లో గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.4200 హెక్టార్‌లలో పెసర, హెక్టార్‌లలో పత్తి, 1400 హెక్టార్‌లలో వరి సాగు అవుతోంది.



చుక్కనీరు లేని తండా ధర్మారం చెరువు

అప్పులే మిగులుతున్నయ్

ఖరీఫ్,రబీ పంటలు వరుసగా అప్పులు మిగుల్చుతున్నాయి.గత ఏడాది వరి ఆశాజనకంగా పండినప్పటికి గిట్టుబాటు ధరల్లేక అప్పుల ఊబిలో ఉన్నాం.ఈ ఏడాది నీళ్లలేక కన్నీళ్లు వస్తున్నాయి.

- వీరన్న, రైతు



ఎస్ఆర్ఎస్‌పీ జలాలతో నింపాలి



శ్రీరాం సాగర్ జలాలతో చెరువులు నింపి రైతులను కాపాడాలి. వరుసగా పంటల నష్టాల మూలన సాగు చేయటం ఇబ్బందికరంగా ఉంటోంది.ప్రభుత్వం రైతులకు సాగు నీళ్లందిస్తే ఆత్మస్థైర్యం కలుగుతుంది.

- సంతోష్, రైతు



గుండంరాజుపల్లిలో పసుపు పంటకు నీళ్లు పారిస్తున్న రైతు వెంకన్న

వర్షాభావ పరిస్థితులు, తెగుళ్లు కర్షకునికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. అదునులోనూ వరుణుడు మోహం చాటు వేయటంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే మిగులుతోంది. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు, మరిపెడ, నర్సింహులపేట మండలాల్లోని కొన్ని గ్రామాల్లో మినహా వర్షపు జాడ లేకపోకవటంతో సన్న, చిన్నకారు రైతులతో పాటు వ్యవసాయ కూలీలు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

- అదునులో మొహం చాటేస్తున్న వరుణుడు
- కళ తప్పిన చెరువులు
- ఎండుతున్న వరి నారుమడులు

నర్సింహులపేట (మహబూబాబాద్ జిల్లా)

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు ఆనందంతో ఖరీఫ్ సాగును ప్రారంభించిన అన్నదాతకు కన్నీరే మిగులుతోంది. రెండు వారాల నుంచి వరుణుడు ముఖం చాటేయడంతో పునాస పంటలు పెసర, మొక్కజొన్న, పసుపు, కంది, పత్తి పంట చేలను కాపాడుకునేందుకు జలాశయాల్లో కొద్దో గొప్పో ఉన్న జలాలతో కర్షకులు భగీరథ యత్నం చేస్తున్నారు. ఎండల తీవ్రతకు ఎండుతున్న పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతూ ఆకాశం వైపు దిగులుపడి చూస్తున్నారు.

16 మండలాల్లో..

జిల్లాలోని 16 మండలాల్లో 232 గ్రామాలు, శివారు తండాల పరిధిలో 1,13,991 హెక్టార్లల్లో వివిధ రకాల పంటను సాగు చేశారు. వీటిల్లో పత్తి 37,099 హెక్టార్లు, పెసర 14,666, వరి 31,234, మిర్చి 92,117, పసుపు 4498, మినుములు 61 హెక్టార్లు, కందులు 2367 హెక్టార్లల్లో పంటను సాగు చేశారు. ఎండల తీవ్రత పెరగడంతో పంట చేళు ఎండలకు ఆహుతి అవుతుండడం చూసి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సకాలంలో వర్షాలు కురువడంతో కోటి ఆశలతో విత్తనాలు విత్తినప్పటికీ పైరు దశకు వచ్చేసరికి ఎండల తీవ్రత పెరిగిపోవడంతో ఖరీఫ్ పంటలు అర్థాంతరంగా ఎండిపోతున్నాయి.

పంటలు ఎండిపోతున్నాయి..



మాకు ఐదు ఎకరాల సాగు భూమి ఉన్నది. 2 ఎకరాలు పత్తి, ఎకరంలో వరి, 2 ఎకరాలు పెసర పంటలు సాగు చేశాము. భూగర్భ జలాలు తగ్గి పంటలకు సాగునీరు అందడం లేదు. ఎండల తీవ్రతతో పంట చేలు ఎండిపోతున్నాయి. వర్షాకాలంలో కూడా వానాలు పడకపోవడంతో పంటను కాపాడుకోవడానికి చాలా కష్టాలు పడుతున్నాం.

- గుగులోతు జమున, పక్కీరతండ ముంగిమడుగు

ఇలాంటి గడ్డుకాలం ఎప్పుడూ చూడలేదు



ఇలాంటి గడ్డుకాలం నేను ఎప్పుడూ చూడలేదు. ఖరీఫ్ సాగుకు వేలల్లో అప్పులు తెచ్చి సాగును ప్రారంభించాము. పెసర, పసుపు, పత్తి పంట చేలు ఏపుగా పెరగడంతో ఆనందించాము. ఎండల తీవ్రతతో సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. దిగుబడి తగ్గి అప్పులే మిగిలేటట్లుగా ఉంది.

- జక్కుల వెంకన్న, గుండంరాజుపల్లి

ముఖం చాటేసిన వరుణుడు..

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వరుణుడు సకాలంలో కరుణించడంతో కోటి ఆశలతో సాగును ప్రారంభించిన అన్నదాతలు విత్తనాలు విత్తారు. పంట చేలు ఏపుగా పెరిగి చేతికి అందేదశలో రెండు వారాల నుంచి కారుమబ్బులు కమ్మేస్తున్నా వరుణుడు ముఖం చాటేయడంతో వేల హెక్టార్లల్లో పంట చేలు అర్థాంతరంగా ఎండిపోతుండడం చూసి కర్షకులు కన్నీరు పెడుతున్నారు.

ఎండుతున్న పంట చేలు..

పూతదశలో పెసర, మొగ్గ దశలో పత్తి, చేతికి అందవచ్చిన మొక్కజొన్న పంట చేలు ఎండల తీవ్రతకు అర్థాంతరంగా ఎండిపోతున్నాయి. మరో వారం రోజులు ఎండల తీవ్రత ఇలాగే ఉంటే వేల హెక్టార్లల్లో పంట చేలు ఎండిపోయి రైతులకు తీవ్రత నష్టం వాటిల్లడం తప్పదని రైతులు ఆవేధన చెందుతున్నారు. గడిచిన సంవత్సరం మద్దతు ధర లేకపోవడం, ఈ యాడాది వర్షాభావ పరిస్థితులతో రైతులు పీకల్లోతు అప్పల్లో కూరుకుపోనున్నారు. సాగుకు తెచ్చిన అప్పులు రెట్టింపు కావడం, పిల్లల చదువులు మందుకు సాగకపోవడం కుటుంబాన్ని సాకడం రైతులకు కష్టతరంగా మారనున్నది.

అడుగంటిన భూగర్భ జలాలు..

ఎండల తీవ్రత పెరిగి పోవడంతో భూగర్బ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. వ్యవసాయ బావులు, బోరు బావుల్లో నీరు క్రమేపి తగ్గుతుంది. పగలు మొత్తం మోటారుకు అందాల్సిన సాగు నీరు అంచలంచలుగా తగ్గుతుండడంతో సాగు కష్ట తరంగా మారిందని ఆందోళన చెందుతున్నారు.



బొజ్జన్నపేటలో ఎండిపోతున్న మొక్కజొన్న చేను

బీమా కల్పించని ధీమా..

ప్రతి యేటా పత్తి, మిర్చి, మొక్కజొన్న, పసుపు రైతులు పంటల బీమా చేస్తున్నప్పటికీ వాతావరణ సమతూల్యత ప్రభావంతో అతివృష్టి, అనావృష్టి సమస్యతో నిత్యం రైతులు నష్టపోతునే ఉన్నారు. గత మూడుళ్ళ నుంచి మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు పంటను నష్టపోతున్నప్పటికీ అటు ప్రభుత్వం.. ఇటు భీమా కంపెనీల నుంచి ఎలంటి పరిహారం అందడంలేదు.

మత్స్యకారులకూ తప్పని తిప్పలు

కాకతీయ కాలనీ (హన్మకొండ)

మత్స్యకారులపై ప్రకృతి కన్నెర్ర చేస్తోంది. వర్షాధారంగా చేపల పెంపకంతో ఉపాధి పొందుతున్న మత్స్యకారులకు ఈ సంవత్సరం నిరాశే మిగులుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో 654 మత్స్య పారిశ్రామిక శాఖ సహకార సంఘాలలో 86 మహిళా సహకార సంఘాలున్నాయి. దాదాపు 60 వేల మంది మత్స్యకారులు చేపల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. రెండేళ్లుగా ప్రభుత్వమే ఉచితంగా మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. 16 రిజర్వాయర్‌లు, 716 సాగునీటి ట్యాంకులు, గ్రామ పంచాయతీల పరిధిలో 3600 చిన్నకుంటలు, చెరువులలో చేపల పెంపకం చేపడుతున్నారు. వర్షాలు కురిసే జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో చెరువులు, కుంటలు, ఇతర జలవనరులలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేపపిల్లల్ని వదిలి పెంపకం ప్రారంభిస్తుంటారు. దాదాపు 8 నెలల పాటు జాగ్రత్తగా పెంపకం చేస్తే చేపలు అనుకున్న స్థాయిలో లాభాలను తెచ్చిపెడతాయి. ప్రతీ ఏటా 13 నుంచి 20 వేల టన్నుల చేపల దిగుబడి సాధిస్తున్నారు. ఈ సంవత్సరం సమయం దాటిన తరువాత చేపపిల్లలను వేసినా ఎదుగుదల లేక వాటిని పెంపకంలో ఆర్థిక నష్టాలు భరించాల్సి వస్తుందని గంగపుత్రులు వాపోతున్నారు.

మత్స్యకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి




- బుస్స మల్లేశం, జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ సహకార సంఘం అధ్యక్షుడు

ఈ సంవత్సరం ఉమ్మడి జిల్లా మత్స్యకారులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఎనిమిది కోట్ల చేపపిల్లలు సిద్ధం చేసింది. వర్షాభావం కారణంతో చేపపిల్లల్ని ఇంకా మత్స్యకారులకు పంపిణీ చేయలేదు. చెరువులో నీరు కూడ చేపలు పెంచేంత లేకపోవడంతో చేప పిల్లలను తీసుకోవడం లేదు. ఈ పరిస్థితుల్లో చేప పిల్లల్ని చెరువుల్లో వేసినా అవి బతికే అవకాశాలు తక్కువ. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలి.

మన విత్తనం.. మనదే పెత్తనం..

రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి గోవిందరావుపేటలోని విత్తన శుద్ధికేంద్రం బాసటగా నిలుస్తోంది. మన విత్తనం.. మనదే పెత్తనం.. నినాదంతో మెరుగైన ఫలితాలు సాధిస్తోంది. ప్రారంభమైన మొదటి సీజన్‌లో రికార్డుస్థాయిలో విత్తనాలను ఉత్పత్తిచేసి భరోసానిస్తోంది. కాకతీయుల వరప్రదాయిని లక్నవరం సరస్సు జలాలతో పుట్లకొద్ది ధాన్యాన్ని పండిస్తున్న ఇక్కడి అన్నదాతలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఓవైపు కొత్త వంగడాలను సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూనే.. మరోవైపు మిగతా రైతులకు కావాల్సిన సీడ్ విత్తనాలను సైతం ఉత్పత్తి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



గోవిందరావుపేటలోని ప్రభుత్వ విత్తనశుద్ధి కేంద్రంలోని యంత్ర సామగ్రి

- తెలంగాణకు తలమానికంగా వరిధాన్యం విత్తనోత్పత్తి కేంద్రం
- ప్రారంభమైన తొలి సీజన్‌లోనే సక్సెస్

గోవిందరావుపేట (జయశంకర్ జిల్లా)

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సీడ్‌బ్యాంకు నిధుల నుంచి రూ.3.89 లక్షలతో గోవిందరావుపేటలో విత్తనశుద్ధి కేంద్రం, 15వేల క్వింటాళ్ల సామర్థ్యం కలిగిన గోదాము నిర్మించారు. ఈఏడాది మే 4న వ్యవసాయ శాఖామంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా దీన్ని ప్రారంభించారు.

సన్నాల సాగులో ఖ్యాతిగడిస్తూ..

నీటి లభ్యతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్, రబీలో వరి సాగవుతోంది. ఖరీఫ్‌తో పోల్చుకుంటే రబీలో సాగు తగ్గుతుంది. అయితే రెండు కాలాలకు కలిపి 25వేల క్వింటాళ్ల విత్తనాలను ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నారు. గత 30ఏళ్లుగా నాణ్యమైన విత్తనధాన్యం సాగుచేస్తూ తెలుగురాష్ట్రాల్లో పేరుగాంచిన స్థానిక రైతులు గడిచిన కొన్నేళ్లుగా కొత్త రకం వంగడాలను కూడా ఉత్పత్తి చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ప్రయోగాత్మకంగా సృష్టించిన రకాలను లక్నవరం సరస్సు ఆయకట్టులో సాగుచేసి మెరుగైన దిగుబడి సాధిస్తున్నారు. ఆర్ఎన్ఆర్-15048తోపాటు బీపీటీ, 1010, 1001, బతుకమ్మ, పూనారం సన్నాలను విరివిగా సాగుచేస్తున్నారు. మంచి నాణ్యత ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేటు విత్తనకంపెనీలు క్యూ కడుతున్నాయి. ప్రభుత్వం 25వేల క్వింటాళ్ల సీడ్ విత్తనాలను సేకరిస్తుండగా, ప్రైవేటు సంస్థలు సుమారు 40వేల క్వింటాళ్ల దాకా ఇక్కడి నుంచి సేకరిస్తున్నాయి.

ఉత్పత్తి పెంచాలనే డిమాండ్

లక్నవరం సరస్సు ఆయకట్టులో అధికారికంగా 8500ఎకరాలు, అనధికారికంగా 12వేల ఎకరాలు సాగవుతుండగా ఎక్కువ మంది రైతులు సీడ్ ధాన్యాన్నే సాగుచేస్తున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటుచేసిన విత్తనశుద్ధికేంద్రం సామర్థ్యం 25వేల క్వింటాళ్లే కాగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలనుంచి వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని పెంచాల్సి ఉంది. గత రబీ సీజన్‌లో సన్న ధాన్యం క్వింటాకు ప్రభుత్వం రూ.2250, ప్రైవేటు సంస్థలు రూ.1700 చెల్లించాయి. ప్రైవేటు సంస్థలతో పోల్చుకుంటే ప్రభుత్వం సేకరించే ధాన్యానికి మంచి రేటు వస్తుండటంతో మిగతా రైతులు కూడా తమ ధాన్యాన్ని ప్రభుత్వమే సేకరించాలని కోరుతున్నారు.

గోదాములు సరిపడా లేక..

తెలంగాణ సీడ్ కార్పొరేషన్ నిర్మించిన గోదాములు సరిపోవడంలేదు. 15వేల క్వింటాళ్ల నిల్వ సామర్థ్యంతో ఒకే గిడ్డంగి నిర్మించగా ఉత్పత్తి మాత్రం 25వేల క్వింటాళ్లు కావడంతో బస్తాలను నిల్వచేయడం కష్టంగా మారింది. అదనంగా మరో 15వేల క్వింటాళ్ల నిల్వ సామర్థ్యం కలిగిన గోదామును నిర్మించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

At present member nations of NATO?



A. Ravi Prakash Reddy
Senior Faculty

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
